నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
1 మంగళవారం 11, జులై 2023

పాఠశాలలో భారీ చెట్ల నరికివేత

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే పాఠశాలలో ఏండ్ల తరబడిగా పెంచిన చెట్లను నరికి వేసి అమ్ముకున్న సంఘటన మండలపరిధిలోని ఏపీకెతండాలో సోమవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దంతాలపల్లి-సూర్యాపేట ప్రధానరహదారిపై ఉన్న ఏవీకేతండా యూపీఎఫ్ పాఠశాలలో దశాబ్దకాలం కింద నాటిన వేప, మరికొన్ని పెద్ద చెట్లు నీడనిచ్చేవి పాటశాల అవరణం చల్లని వాతవరణంలో ఉండేది.పలు సందర్భాల్లో విద్యార్థులకు చెట్ల కిందనే పాఠాలు బోధించే వారు. అలాంటి చెట్లను ప్రహరీ గోడ పేరుతో నరికి బారి మొద్దులను సర్పంచ్, పాఠశాల హెచ్ఎం, ఎస్ఎంసీ చైర్మెన్ కలిసి అమ్ముకున్నారని తండావాసులు ఆరోపిస్తున్నారు.వేల రూపాయల విలువ చేసే మొద్దులు గుట్టుచప్పుడు కాకుండా తండాలో వ్యాపారికి అమ్మారని ఆరోపించారు.ఈ విషయమై ఏంఈఓ ధారాసింగ్‌ని 'నవతెలంగాణ' వివరణ కోరగా పాఠశాలకు ప్రహరీ, అదనపుగది మంజూరైందన్నారు.చెట్లు తొలగించినా మొద్దులు విక్రయించరాదని వెంటనే అమ్మిన మొద్దులను తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

శ్రీచైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నిబంధనకు విరుద్ధంగా అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేయాలని పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, సంఘాల నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు పట్టుకున్న పాఠ్యపుస్తకాలతో ధర్నా నిర్వహించారు.పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలేబోయినకిరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి మాట్లాడారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ చైత్యన పాఠశాల అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతుంటే పట్టించుకోకుండా కార్పొరేట్ విద్యాసంస్థలకు సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారులు కొమ్ముగాస్తున్నారని తెలిపారు.ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు రూ.4 వేల నుండి రూ.12 వేల వరకు పాఠ్య పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల దోపిడీ చేస్తున్న, పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న అధికారాలు పట్టించుకోపోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు.ఈ కార్యక్రమం లో వినయ్, ప్రవీణ్, వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో.. భగ్గుమన్న గ్రూపు రాజకీయాలు

- పాల్వాయి స్రవంతి, చలమల్ల కృష్ణారెడ్డి గ్రూపుల మధ్య మాటల యుద్ధం
- చలమల్ల దిష్టిబొమ్మ దహనం

మునుగోడు నియోజకవర్గంలో కొంతకాలంగా నివురు గప్పిన నిప్పులా ఉన్న కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలు ఒక్కసారి భగ్గుమన్నాయి. టీపీసీసీ కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి వర్సెస్ పాల్వాయి స్రవంతి,పున్న కైలాస్ నేతల మధ్య నెలకొన్న గ్రూపు విభేదాలు తారస్థాయికి చేరుకుంటున్నాయి.

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో నెలకొన్న గ్రూపు రాజకీయాలు ఒక్కసారి భగ్గుమన్నాయి. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి కాకపోయినప్పటికీ గ్రామ మండల బ్లాక్ స్థాయి కమిటీలను తనకు నచ్చిన వారిని నియమించినట్లు పాల్వాయి స్రవంతి,పున్న కైలాస్ నేత బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసమే పాల్వాయి స్రవంతి చలమల్ల కృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తుందంటూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చలమల్ల వర్గీయులు విలేకరుల సమావేశం పెట్టి పాల్వాయి స్రవంతి పై విమర్శలు చేశారు. పాల్వాయి స్రవంతి పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదంటూ ఆమె సన్నిహిత వర్గాలకు చెందిన నాయకులు మరుసటి రోజు విలేకరుల సమావేశంలో కృష్ణారెడ్డి వర్గీయులపై విమర్శలు చేశారు. తాజాగా ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యులు ఉన్న కైలాస్ నేత వర్గీయులు చలమల్ల కృష్ణారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పున్న కైలాస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి గ్రూపుల మధ్య రభస జరిగింది. పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. చలమల్ల కృష్ణారెడ్డిని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా అధిష్టానం ప్రకటించక పోయినప్పటికీ తాపూ ఇన్‌చార్జిని అని అంటూ ప్రచారం చేసుకోవడంతో నియోజకవర్గంలో రచ్చ మొదలైంది. గ్రామ, మండల కమిటీల ఎంపిక విషయంలో ఇప్పటికే స్రవంతి గాంధీభవన్‌లో రచ్చ



చేయడమే కాకుండా ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదు చేసినట్టు ప్రచారం జరుగుతుంది. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు జోష్ పెరిగింది. ఇతర పార్టీలకు చెందిన సెకండ్ క్యాడర్ నాయకత్వం అంత కాంగ్రెస్ వైపు చూస్తుండగా మునుగోడు కాంగ్రెస్‌లో గ్రూపుల గోల మొదలైంది. కాంగ్రెస్ నాయకులే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటే పక్కా పార్టీ నాయకులను ఓడించేది ఎట్లా అని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మునుగోడు కాంగ్రెస్‌లో నెలకొన్న గ్రూపుల గోలకు అధిష్టానమే పులిస్టాప్ పెట్టాలని కార్యకర్తలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చేందుకు పునరాలోచనలో పడ్డట్టు వార్తలు లీక్ అవ్వడంతో మునుగోడులో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న నాయకులు అయోమయానికి గురయ్యారు. రాజగోపాల్ రెడ్డికి బీజేపీ నాయకులు నచ్చజెప్పి జాతీయ నాయకత్వంలో స్థానం కల్పించడంతో ఊరట పొందుతున్నారు. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది చివరి వరకు పదవిలో కొనసాగకుండా బీజేపీ ఎరలో చిక్కుకున్న రాజగోపాల్ రెడ్డి మధ్యంతరంగా రాజీనామా చేసి ఉపఎన్నికకు కారకుడయ్యారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చిన్నాభిన్నమైంది. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి అప్పుడే పార్టీలో చేరిన చలమల్ల కృష్ణారెడ్డి కార్యకర్తలకు తాను అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు. కార్యకర్తలకు అండగా నిలిచి కార్యక్రమాలు చేపట్టారు. అంతకుముందు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న మాజీమంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కూతురు పాల్వాయి స్రవంతి ఉపఎన్నికల్లో టికెట్ సాధించి ఓటమికి గురైంది. ఓడిపోయిన కార్యకర్తలకు అండగా ఉంటానంటూ పండగలకు, వివాహ కార్యక్రమాలకు హాజరవుతూ తనకు తోచినంత ఆర్థిక సాయం అందజేస్తోంది. అధిష్టానంతో పూర్తి హామీలు తీసుకున్న చలమల్ల కృష్ణారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ గ్రామ, మండల బ్లాక్ స్థాయి కమిటీలను వేస్తూ నిత్యం కార్యకర్తలతో కలిసి ఉంటున్నారు. తానే ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించుకున్నారు. ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఆర్థికంగా నష్టపోయానని తిరిగి తనకే మునుగోడు టికెట్ ఇవ్వాలని పాల్వాయి స్రవంతి, బీసీ సామాజిక వర్గానికి చెందిన తను పార్టీని నమ్ముకుని ఎన్నో ఏండ్లుగా మునుగోడు ప్రజలకు కార్యకర్తలకు సేవలందిస్తున్నానని తనకే బీ ఫామ్ ఇవ్వాలంటూ పున్న కైలాస్‌తో పాటు ఇతర నాయకులు మునుగోడులో పోటీ చేసేందుకు ఎవరికి వారే అధిష్టానం వద్ద ఎత్తుకు పై ఎత్తు వేస్తున్నట్టు తెలుస్తుంది. మునుగోడు కాంగ్రెస్‌లో నెలకొన్న గ్రూపు రాజకీయాలు సద్దుమణగాలంటే అధిష్టానం జోక్యం చేసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఖరారు చేస్తే తప్ప గ్రూపు విభేదాలు సద్దుమణిగే పరిస్థితి కనబడటం లేదు.



అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్‌చేశారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ ఉద్యోగులు వందలాది మంది నల్ల చీరలతో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కొద్దిగా పెంచిన 1500 రూపాయలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఐసీడీఎస్ 40 శాతం బడ్జెట్ తగ్గించి సంక్షేమం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జిల్లాలో ఐసీడీఎస్ అధికారులు అంగన్వాడీలను ఇబ్బందులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడీలకు పెన్షన్ 6000 చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రూ. 5 లక్షల , ఆయాకు రూ.3లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచెట్టి నాగమణి, ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి , ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అంగన్వాడీలు అనర్హులు అని ప్రభుత్వాలు ప్రకటించడం సరికాదన్నారు. అర్హత కలిగిన అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య , ఆ యూనియన్ జిల్లా నాయకులు ఏ. మణెమ్మ, పరిపూర్ణ ,సుభాషిని, వి.లక్ష్మి ,ఎం. ప్రమీల, సూర్య కళ, స్వరాజ్యం, ప్రకృతాంబ, ప్రమీల చంద్రమ్మ , గౌరమ్మ ,లూర్దు మేరి, అరుణ, ఎల్లమ్మ, సంధ్య , యాదమ్మ, నాగమణి ,లలిత, రాదా బాయ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలలో రాజకీయ చైతన్యం రావాలి

- రాజ్యసభ మాజీ సభ్యులు హనుమంతరావు, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్



నవతెలంగాణ-సూర్యాపేట

బీసీలలో రాజకీయ చైతన్యం రావాలని టీపీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కిగౌడ్ అన్నారు.సోమవారం స్థానిక జే ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఐక్యవేదిక సమావేశంలో వారు మాట్లాడారు.ప్రజల బాధలు తెలుసుకోవడానికి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆలోచన విధానాన్ని తెలుసుకొని బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఉద్దేశంతో కృతనిచ్చేశై ఉన్నారని వివరించారు.ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ అభ్యర్థులు ఓట్లేస్తేనే గెలిచే పరిస్థితి తెలంగాణలో ఉన్నదని తెలిపారు.రాష్ట్రంలో అధికారానికి కోల్పోవడానికి గల కారణాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా బీసీలను గ్రహించి బీసీలకు జనాభా దామాషా ప్రకారంగా సీట్లు కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో 54 శాతం బీసీలు ఉంటే కేవలం బీసీలను సర్పంచ్,ఉపసర్పంచ్,ఎంపీటీసీ స్థానాలకే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టాలెంట్ అనేది ఎవరి సొమ్ము కాదని పార్టీలో బీసీలకు రిజర్వేషన్ అవకాశం ఇస్తే గెలిచి చూపిస్తారని పేర్కొన్నారు..ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, లక్ష్మణ్‌యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బీర్ల ఐలయ్య,పున్న కైలాష్‌నేత,రాపోలు జయప్రకాశ్, టీపీసీసీ సభ్యులు కృష్ణయ్య, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షులు అనురాధకిషన్‌రావు, నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు సిరాజ్‌ఖాన్,తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్, భువనగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్, సీనియర్ ఓబీసీ నాయకులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ ద్వారా ..

గోదావరి జలాలను అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ- వలిగొండరూరల్

పహిల్వాన్‌పురం గ్రామం మీదుగా వెళుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వకు తూమును ఏర్పాటు చేసి బునాదిగాని కాల్వను మినీ రిజర్వాయర్ చేసి గోదావరి జలాలతో నింపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామ శివారులో ఎర్రంబెల్లి, పైల్వాన్ పురం గ్రామాల మధ్యన ఏడుమోట్ల బావి వద్ద బునాది గాని కాల్వపై నుండి వెళ్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వను ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం ఖర్చు లేకుండా కాళేశ్వరం కాల్వ కింది నుండి సొరంగ మార్గం ద్వారా వెళుతున్న బునాది గాని కాల్వకు తూమును ఏర్పాటు చేసి గోదావరి జలాలతో నింపాలన్నారు. బునాది గాని కాల్వను మినీ రిజర్వాయర్‌గా మార్చడం ద్వారా వలిగొండ మండలంతో పాటు ఆత్మకూరు, మోత్కూరు, గుండాల,అడ్డ గూడూరు మండలాల వరకు రైతాంగానికి ప్రజలకు సాగు తాగునీరు అందడానికి అవకాశముందన్నారు. గోదావరి జలాలను టేకుల సోమారం చెరువులోకి పంపించడం ద్వారా నాతాల్లగూడెం, ఏదుళ్లగూడెం గ్రామాల మీదుగా వలిగొండ చెరువులోకి నీరును పంపించాలన్నారు. వలిగొండ చెరువును రిజర్వాయర్‌గా మార్చి ఈ చెరువు ద్వారా దుప్పెల్లి వరకు సాగునీరు స్వచ్ఛమైన గోదావరి జిల్లాలను అందించడానికి అవకాశముందని దీనికి ప్రభుత్వం ఎలాంటి ఖర్చు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. కేవలం తూములను ఏర్పాటు చేయడం వల్ల రైతన్నలకి సాగునీరు అందే అవకాశం ఉందని దీని ద్వారా మూసి కాలుష్యాన్ని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనికి తగిన కార్యాచరణ సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,నాయకులు దొడ్డి బిక్షపతి, రేపాక ముత్యాలు, దండం నర్సిరెడ్డి, బందారపు ధనంజయ, వట్టిపల్లి చంద్రయ్య, ఎలిమినేటి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



లక్షా35 వేల మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేయాలి

- కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

పర్యావరణాన్ని పరిరక్షించే హరితహారం కార్యక్రమం ద్వారా మండల వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు లక్షా 35 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటే పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 16 వేల మొక్కలు నాటినట్లు ఎంపీడీవో యాదగిరి గౌడ్ వివరించారు. మండలం లో ఎల్లారెడ్డి గూడ గ్రామం లో సంపద వనాలు ప్లాంటేషన్ సైట్‌ను సందర్శించి మొత్తం ప్లాంటేషన్ ను త్వరగా పూర్తి చేయాలని, ఎస్టిమేషన్ ప్రకారం టాస్కుల వారిగా గుంతలు తీయడం, ప్లాంటింగ్ చేసి మొక్కలను సంరక్షించాలని ఆదేశించారు. త్వరితగతిన మండలంలోని హరితహారం టార్గెట్ ను పూర్తిచేసి అన్ని గ్రామాలలో మాస్ ప్లాంటేషన్ చేయాలని అన్నారు. తదుపరి దాసరి గూడెం ప్లాంటేషన్ సైట్ సందర్శించి అవెన్యూ ప్లాంటేషన్కు మల్టీ లేయర్(రెండవ వరుస) ప్లాంటేషన్ చేయాలని ఆదేశించారు .అదే విధంగా తర్వాత చౌడంపల్లి పంప్ హౌస్ వద్ద జరుగుతున్న ప్లాంటేషన్ పరిశీలించి పంప్ హౌస్ మిగిలిన ప్రదేశాలలో కూడా ప్లాంటేషన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీ ఓ అదనపు పీడీ శైలజ, అసిస్టెంట్ పీడీ ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో యాదగిరి, గౌడ్,ఇన్‌చార్జి ఏపీఓ రాంబాబు టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు , ఇరిగేషన్ ఈఈ, డిప్యూటీ ఏఈలు ,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు నరసింహ మృతి



నవతెలంగాణ -కట్టంగూర్

మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యుడు చిలుకూరి నరసింహ అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందాడు. ఆయన భౌతికకాయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీకి నరసింహలేని లోటు తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మి నారాయణ,ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు,మండల కమిటీ సభ్యులు ఇటికాల సురేందర్, చిలుముల రామస్వామి,మురారి మోహన్ కక్కిరేణి రామస్వామి,రవీంద్రచారి, మాద సైదులు ఉట్కూరు యాదయ్య, దండేంపల్లి శ్రీనివాస్, గుడుగుంట్ల రామక్రిష్ణ,గ్రామ శాఖకార్యదర్శి పెంజర్ల కృష్ణ గోలి స్వామి, ప్రవీణ్ ఉట్కూరు సైదులు,ప్రజా సంఘాల నాయకులు శాఖ సభ్యులు ఉన్నారు.

బీసీలకు, ఎంబీసీలకు రూ.లక్ష సహాయం అందించడం హర్షణీయం

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్



నవతెలంగాణ-మునగాల

సీఎం కేసీఆర్ దార్శనిక ఆలోచనలతో బీసీలకు, ఎంబీసీలకు లక్ష రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టి చేతివృత్తుల వారికి గొప్ప సహాయాన్ని అందిస్తున్నారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు.మునగాల మండల కేంద్రంలో ఉప్పల యుగంధర్‌రెడ్డి నివాసంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు.చేతివృత్తులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఇంజనీరింగ్ కళాశాలలు ముందుకు రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా సకల వృత్తుల్ని కూడా ఆధునీకరించుకుని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బహుజనుల కోసం ఇంతగా సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో మరెవ్వరు లేరన్నారు.ఇప్పటికే గౌడకులస్తులకు చెట్టుపై నుంచి పడి ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలిస్తున్నారని తెలిపారు.నీరాను నిల్వ చేసి ఆ వృత్తికి సహాయపడుతున్నారన్నారు. చేనేతకార్మికులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత వారికి సంపూర్ణ సహకారం అందించి ఆ వృత్తిని ఆధునీకరించారని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో చేనేతకార్మికుల ఆత్మహత్యలు పూర్తిగా లేకుండా పోయాయని పేర్కొన్నారు.యాదవ వృత్తిలో కొనసాగుతున్న వారికి గొర్రెలు, మేకలను అందించి వారికి అండగా నిలిచారని చెప్పారు. వడ్రంగి, కమ్మరి, కంచరి, స్వర్ణకారులు, రజకులు, నాయీ బ్రాహ్మలు, మేదర ఎంబీసీల్లోని సంచార జాతులకు చెందిన చేతివృత్తులవారికి లక్ష రూపాయల సహాయం అందించడం వల్ల వారికి ఎంతో ఆసరా అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఉప్పల యుగంధర్ రెడ్డి, కేఆర్ఆర్ కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, సామాజిక కార్యకర్త చిల్లంచర్ల ప్రభాకర్, దేవినేని వీరభద్రరావు, కందిబండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు సాగర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తిరుమలగిరిసాగర్:యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలను మండలంలోని దొక్కలబావితండాలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా కేకే కట్ చేసి, మిఠాయిలు పంచారు.అదేవిధంగా గట్టుమీదతండా, నేతాపురం గ్రామాల్లో సాగర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మెన్ రమావత్ శంకర్‌నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి,మండల ఉపాధ్యాయులు లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు,ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు అనుముల అంజి, నారాయణరెడ్డి, బాలునాయక్, యాదగిరిరెడ్డి, ముని ఉపసర్పంచ్, నాగేందర్ నాయక్, బొమ్ముసాయి,శివ, సరిరంనాయక్, మంగ్లానాయక్, అనిల్‌చౌహాన్, దుర్గేసాయి,లక్ష్మణ్, ఉంగరాల శ్రీను, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోని తేదీ 18-06-2023 వరకు పట్టా పాస్ పుస్తకం కలిగిన(14-08-1964 నుండి 14-08- 2005) సంవత్సరంలో జన్మించి 18 నుండి 59 వయస్సు గల రైతులందరూ ఈనెల10-07-2023 నుండి 05-08-2024 వరకు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆవుల స్పందన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇదివరకు రైతుబీమా చేసుకున్న రైతులు ఆధార్‌కార్డులో,నామిని విషయంలో ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నా పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లు ఆయా గ్రామాల రైతు వేదికల వద్ద ఏఈఓలకు అందజేయాలని సూచించారు.



మునుగోడు నియోజకవర్గంలో గొర్రెల పంపిణీ చేపట్టాలని నిరసన

నవతెలంగాణ -మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో గొర్రెల సంపద పెంచి గొల్ల కురుమలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో చేపట్టిన గొర్ల పంపిణీ పథకం అమలులో జరుగుతున్నటువంటి జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం నాడు మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా జీఎంపీఎస్ నాయకులు బండ శ్రీశైలం మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నిక సందర్భంగా లబ్ధిదారుల ఖాతాకు నగదు బదిలీ చేసిన ప్రభుత్వం వారి ఖాతాలను సీజింగ్ లో పెట్టి గొర్రెల పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను మోసం చేసిందని విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 7600 మంది లబ్ధిదారులు పెండింగ్లో ఉండగా మూడు వేలకు పైగా లబ్ధిదారులు అప్పులు చేసి బంగారాన్ని తాకట్టు పెట్టి 45 వేల రూపాయలు డీడీలు కట్టి సంవత్సరం అయినప్పటికీ వారికి గొర్రెలు రాక ఆర్థిక భారంతో ఆందోళన చెందుతున్నారన్నారు .నియోజకవర్గ వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇవ్వడానికి వారి ఖాతాల్లో 93 కోట్ల రూపాయలు వేసిన ప్రభుత్వం ఎందుకు వారికి గొర్రెలను ఇవ్వడం లేదని ప్రశ్నించారు ఉపఎన్నిక సందర్భంగా పైలట్ ప్రాజెక్టుగా గుర్తించిన మునుగోడు నియోజకవర్గం రెండవ విడతలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి పెండింగ్ లో ఉన్నటువంటి లబ్ధిదారులందరికీ గొర్రెలను అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా సొసైటీల నిర్ణయం ప్రకారంగా ఎంపిక చేసిన లిస్టులు ఆధారంగా రోజుకు 100 యూనిట్ల చొప్పున గొర్రెలు ఇప్పించి రెండు నెలల కాలంలో పంపిణీ పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ డోల్ దెబ్బ రాష్ట్ర నాయకులు మాలిగా యాదయ్య గొర్రెల పెంపకం దారుల సొసైటీ అధ్యక్షులు బూడిద లింగయ్య సాగర్ల లింగస్వామి నెల్లికంటి రాఘవేంద్ర మంగ రామ్మోహన్ దోటి యాదయ్య బొడ్డు హరినాథ్ ఆవుల శ్రీను దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు



వెంకటేశ్వర్లు స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుదాం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

టైలరింగ్ కార్మికుల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటేశ్వర్లు మరణం కార్మిక వర్గానికి తీరనిలోటని వారి స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో శ్రీరామదాసు వెంకటేశ్వర్లు సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో టైలరింగ్ వృత్తి చేసుకుంటూ తోటి కార్మికుల కోసం నిరంతరం పనిచేసేవాడని కొనియాడారు. టైలరింగ్ కార్మికుల కూలీరేట్ల పెంపు గ్రాట్యుటి సర్వీస్ ఫామ్ నష్టపరిహారాలు ఇప్పించడం కోసం కృషి చేశాడని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సీఐటీయూ సీనియర్ నాయకులు సయ్యద్ హాశమ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో టైలరింగ్ కార్మికులకే కాకుండా వివిధ రంగాల కార్మికుల కోసం సిఐటియు పట్టణ నాయకుడిగా పనిచేశాడని ఆయన స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు రాపర్తి లక్ష్మీనారాయణ, కార్యదర్శి తాడూరు సంతోష్, మాజీ కార్యదర్శి గుంటి యాదగిరి, మునగాల శంకర్, కొండా అంజిబాబు, గుంటి మనోహర్, సైదులు, అంజయ్య సీనియర్ నాయకులు పాషా, రాము, వెంకటేశ్వర్లు భార్య కుమారులు పాల్గొన్నారు.

వీవోఏలపై వేధింపులు ఆపాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ

నవ తెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



ఐకెపి వివో ఏ ఉద్యోగుల పైన ఏపీఎం, సీసీల వేధింపులు ఆపకపోతే తగిన ప్రతిఘటన తప్పదని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో ఐకెపి వివో ఎల జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు కె. శరత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జీవో నెంబర్ 58 ప్రకారం ఐకేపీ, వివో ఏ ఉద్యోగులు పనిచేయాల్సి ఉండగా ఏపిఎం, సీసీలు తమ లాగిన్లలో ఆన్లైన్ పనులు చేయాలని వివోఏ లను మానసికంగా వేధించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. సంబంధం లేని ఆన్లైన్ పనులు చేయమని జాబ్ చార్ట్ రూపొందించాలని సెర్ప్ ఐ బి. డైరెక్టర్ కు వినతి పత్రం ఇచ్చామని అన్నారు. ట్యాబ్ లేకుండా సిమ్ము, డేటా లేకుండా ఆన్లైన్లో పనులు చేయాలని అధికారులు చెబితే ఎలా చేస్తామని ప్రశ్నించారు. వేతనాలు పెంచకుండా సమస్యలు పరిష్కరించకుండా పని మాత్రం చేయాలని చెపితే యూనియన్ ఊరుకోదని హెచ్చరించారు. అనంతరం ఆన్లైన్ పనులు చేయమని, ఏపీఎంసీసీల వేధింపులు ఆపాలని డిఆర్ డి ఏ పిడికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల దుర్గయ్య, జిల్లా నాయకులు ఎస్.కె సైదా బేగం,ఎం జంగయ్య, జె లలిత, ఎస్.కె. ఫర్హాన, జి. సువర్ణ, ఎం. మంగమ్మ, ఎం. అహల్య యాదగిరి, లక్ష్మి సైదమ్మ,అజయ్, మమత, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా

నల్లగొండ కలెక్టరేట్ :ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కుష్బూ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 85 ధరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలుతీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కాళిందిని,తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికీ లక్ష ఆర్థిక సహాయం చేయాలి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి బీసీ కులవృత్తుదారులకు ఇస్తామన్న లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (టీకేజీకె ఎస్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండా వెంకన్న, చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు, సేఫ్టీ మేకులు, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందివ్వాలని కోరుతూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోనేటికీ 25 వేల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ పోషణ కోసం ప్రమాదకరమైన వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన కార్పొరేషన్ కు 5 వేల కోట్ల రూపాయలను బడ్జెట్ కేటాయించాలని, నీరాకేంద్రాలు విస్తరింప జేయాలని, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పామన గుండ్ల అచ్చాలు, కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, మక్తల లింగస్వామి, జేరిపోతుల ధనంజయ గౌడ్, ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య, ఉప్పల గోపాల్, కొప్పుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సోమవారానికి ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తుంటే ప్రభుత్వాలు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని ఆరోపించారు. దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా అన్ని రకాల పనులు నిర్వహించరని, కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం 8500 రూపాయల వేతనం



తీసుకుంటున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులను అనేక రకాలైన పనులు చేయమని చెప్పడం విడ్డూరం అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణ కుమారి, జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతే పాక వినోద్ కుమార్, యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కాశీ మల్ల రాములు, పోలే సత్యనారాయణ, చింతకింది భద్రయ్య, వడ్డెగాని యాదయ్య, ఈరిగి ఎల్లేష్, బక్కతోళ్ళ రేణుక, పోలే నాగమణి, దున్న అనిల్ కుమార్, పొట్ట పంగి సైదులు, వాణి, కళావతి, నరేష్, శ్రీకాంత్, శ్రీశైలం, నాగయ్య, లింగమ్మ, జయరాములు, సమీనా, మారేష్, సుధాకర్, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి :గ్రామపంచాయతీ కార్మికులను చేసి రెగ్యులరైజ్ చేసి కనీస వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఐదవ రోజు చేరుకుంది.నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసు నుండి జిపి కార్మికుల నిరసన ర్యాలీ. అమ్మన బోల్ రోడ్డు వరకు వెళ్లి తిరిగి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమ్మె శిబిరాన్ని చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు కొండా వెంకటయ్య నడుకుడు బిందెల,నరసింహ, షకీల్, శ్రీను ,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



పనులు అడ్డగింపు, పోలీసుల జోక్యం

గ్రామపంచాయతీ సిబ్బందిని సమ్మెలో ఉండడంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోతుందని ప్రత్యామ్నాయంగా రోజువారి కూలీలతో పనులు చేయించడానికి గ్రామపంచాయతీకి రప్పించగా తాము సమ్మెలో ఉండగా వేరే వాళ్ళు ఎలా పనిచేస్తారని కార్మికులు కూలీలను అడ్డుకున్నారు. దీంతో స్థానిక పంచాయతీ అధికారి గ్రామపంచాయతీ కార్మికుల వాగ్వివాదం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సైదా బాబు చేరుకొని పనులు అడ్డుకుంటే పోలీస్ కేసులు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులు యథావిధిగా సమ్మె శిబిరానికి తిరిగి వెళ్లారు.

నకిరేకల్:గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి వారిని పర్మినెంట్ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాసు శ్రీధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడారు.అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల భోజనాల ఖర్చు నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, కౌన్సిలర్ గాజుల సుకన్య , మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజు గౌడ్, రామన్నపేట మాజీ మండలాధ్యక్షుడు శరత్చంద్ర, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముద్దం విజయ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్వగాని జ్యోతి బస్సు,శివ, చారి నవీన్ సమ్మెట నాగరాజు, రాజు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బింగ్ మల్లేష్ అన్నారు. మిర్యాలగూడలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న నిబంధనలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరుస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎంసిపీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, సీఐటీయూ రాష్ట్ర కన్వీనర్ రామ్మూర్తి, సిహెచ్.వీరయ్య, మహేష్, జానీ, మట్టయ్య కోటయ్య, ఏసు, దావీదు, దానియేలు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏరియర్స్ తో కలిపి పెండింగ్ బిల్లులను చెల్లించాలి



- యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ మూడు రోజుల టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా సోమవారం నల్లగొండ ఎంఈఓ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ముఖ్యమంత్రి 2022 మార్చి 15వ తేదీన అసెంబ్లీ ప్రసంగంలో కార్మికులకు 2 వేల రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు. జీవో నెంబర్ 8 ని కూడా విడుదల చేశారని నేటికి 16 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పెంచిన వేతనం ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే ప్రకటించిన తేదీ నుండి ఏరియర్స్ తో సహా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు.11నఎంఈఓ కార్యాలయం ముందు ,12 కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా ఉంటుందని కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు పాలకూర అంజలి, ఈసం నాగలక్ష్మి, కోయగుర పద్మ, మనిమద్దే బిచ్చెప్పమ్మ కుకుడాల విజయలక్ష్మి, కందుకూరి సైదమ్మ, సుక్క సైదమ్మ, దాసరి ఎల్లమ్మ, పోతేపాక లింగమ్మ, సిలువుల వెంకటమ్మ, అయితే గోని లింగమ్మ, కాసర్ల అలివేలు, చెడు బుద్ధి రేణుక, బరిగల అలివేలు, గొర్రె సత్తెమ్మ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

హాలియా :మధ్యాహ్న భోజన కార్మికులు 20 సంవత్సరాల నుండి చాలీచాలని మెనుచార్జీలతో, చారెడుజీతంతో బారెడు కష్టం చేస్తున్నారని, వీరికి వెంటనే కనీసవేతనం నెలకు రూ. 26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన టోకెన్ సమ్మె మొదటి రోజు హాలియాలో ఎంఈఓ బాలుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతామని ఏడాది కింద ప్రకటించారు..కానీ నేటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు.వెంటనే జీఓ ఎంఎస్ నెంబర్ 8 ప్రకారం ఏరియర్స్‌తో సహా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసరల వస్తువుల ధరలకనుకూలంగా కనీసవేతనం రూ.26 వేలివ్వాలని కోరారు.ఈనెల 12న జరిగే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం జిల్లా నాయకులు లక్ష్మమ్మ, అలివేలు, వెంకటమ్మ, మట్టమ్మ, నారమ్మ ,ఇద్దమ్మ, లక్ష్మమ్మ, గౌస్య తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దయానంద్, మధ్యాహ్న భోజన సంఘం జిల్లా అధ్యక్షురాలు కరీం మనీషా డిమాండ్ చేశారు.మధ్యాహ్నం భోజనం కార్మికుల టోకెన్ సమ్మె సందర్భంగా సంబంధిత హెడ్మాస్టర్లకు సోమవారం సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం వారు మాట్లాడారు.పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం రూ.3 వేలు వెంటనే విడుదల



చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ నెల 11,12వతేదీలలో నల్లగొండలో మధ్యాహ్న భోజనం కార్మికులు తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సైదమ్మ శాంతమ్మ కమలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి:రాష్ట్ర ప్రభుత్వం 2023 బడ్జెట్ సమావేశాల్లో మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీ కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మెనూ చార్జీలు పెంచాలని ,పని భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ ప్రమాద బీమా కల్పించాలని కోరారు. అనంతరం ఎంపిడిఓ లక్ష్మారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కోనేటి ముత్తమ్మ బొజ్జా ఎల్లమ్మ సునీత స్వరాజ్యం సుగుణమ్మ నాగమ్మ లింగమ్మ పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమి ఆరున్నర పట్టా...మూడెకరాలు కబ్జా

- మిగులుపై కబ్జాకు యత్నం

మిర్యాలగూడరూరల్:నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ హైదలాపూర్ బేచిరాగ్ శివారులోని సర్వే నెంబర్ 5లోని ప్రభుత్వ అసైన్డ్ భూమి ఆక్రమణకు గురవుతూ వస్తుంది. 1999లో ఒకరికి సుమారు 6.05 ఎకరాల భూమిని మంజూరు చేస్తూ పట్టా ఇచ్చారు. పట్టా తీసుకున్న వారు ఆ భూమిని స్వాధీనపర్చుకోలేదు.24 సంవత్సరాలుగా ఎవరు రాకపోవడంతో కబ్జాల పర్వం ప్రారంభమైంది. సుమారు మూడెకరాల భూమి కబ్జాకు గురి కాగా సుమారు ఎకరం భూమిని పొలాలకు దారిగా వాడుకుంటున్నారు.10 ఏండ్లు దాటినా భూహక్కుదారులెవరు రాకపోవడంతో ఇండ్ల స్థలాల కోసం ఆందోళన చేస్తున్నా జరలిస్టులకు కేటాయించేందుకు సిద్ధమవుతున్న అధికార యంత్రాంగానికి మరి కొంతమంది మా భూమి ఉన్నదంటూ అడ్డు తగులుతున్నారు.అడ్డు తగిలే వారి భూమి లేదని సర్వేలో తేల్చినా అడ్డుకుంటూనే ఉన్నారు.రెవెన్యూ అధికారులు పట్టించుకోకుంటే ఆ కాస్త భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉంది.



18,19వ తేదీల్లో నాగార్జునసాగర్‌లో వ్యకాస కేంద్ర కమిటీ సమావేశాలు

- వ్యకాస కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 18,19వ తేదీల్లో నాగార్జునసాగర్‌లో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య కోరారు.సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల భవన్‌లో సమావేశాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత నుండి చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ చట్టం రద్దుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.ప్రతిఏడాది బడ్జెట్ తగ్గిస్తూ కూలీల నోట్లో మట్టికొడుతుందని విమర్శించారు.ఉపాధి హామీ చట్టం కూలీలకు వరం లాంటిదన్నారు.ఈ చట్టం రావడం మూలంగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరికిందని తెలిపారు.వలసల నివారణ కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం మౌలికస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చట్టం రావడం మూలంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు పెరిగాయని గుర్తు చేశారు.తద్వారా ఈ దేశంలో ఉన్న కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులకు చట్టాన్ని రద్దు చేస్తే పేదలు ఆకలి చావులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 22 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలు ఉన్నారని, వారికి కనీసవేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమగ్ర కేంద్రశాసన చట్టం తీసుకురావాలని కోరారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలలు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాలసైదులు,హన్మంతు, రమేశ్, పూలమ్మ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

- వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న నిర్వహించనున్న రాష్ట్ర వ్యాప్త పాఠశాలలు, కళాశాలల బంద్ ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ కేంద్రంలో దొడ్డికొమురయ్య భవనంలో విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిపోతున్నదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల విద్య రంగం సంక్షోభంలో కూరుకుపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు ప్రవీణ్ దిల్ ప్రణీత్, పూర్ణచందర్, రాజు, వెంకటేష్, ప్రవీణ్, కార్తిక్, స్టాలిన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల లు కళాశాలలు బంధు నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చార. పట్టణ కేంద్రంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12 న జరుగు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఈ బంద్ లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నూనె సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగా వెంకటేష్ , మాట్లాడుతూరాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మన ఊరు-మనబస్తీ-మనబడి నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయని ఆరోపించారు .కానీ ఎక్కడ సరిగ్గా పాఠశాలలకు ఉపయోగ పడింది లేదని అన్నారు. సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి అర్జున్, సిద్దార్థ, నాయక్ శ్రీకాంత్, ఉప్పునూతల ఆంజనేయులు, ఉడుతల కౌశిక్,దర్శనం సతీష్ తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపిచ్చినట్లు,ఈ బంద్ కు విద్యాసంస్థలు సహకరించి జయప్రదం చేయాలని పిడిఎస్యు ఇంచార్జి అంబటి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవీందర్ అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదనీ,విద్యాశాఖ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందించలేదని మండిపడ్డారు. ప్రభుత్వ విద్య సంస్థలలో ఖాళీగా ఉన్న ఏ ఒక్క పోస్టును కూడా ప్రభుత్వం భర్తీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ,ఎస్.ఎఫ్.ఐ నాయకులు పిట్టల అనిల్, జగ్జీవన్, ఉపేందర్, రాకేష్ పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభం

నాంపల్లి: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్‌లో 2023- 24 విద్యా సంవత్సరంలో చేరేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేశామని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త, ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా జూలై 10 నుండి ఆగస్టు 10 లోపు నిర్ణీత రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఆలస్య రుసుముతో 11.08.2023 నుండి 31.08.2023 వరకు ప్రవేశాలను పొందవచ్చున్నారు.పూర్తి వివరాలకు సహాయ సమన్వయకర్త ఎస్.శ్రీనివాస్ 9160 389 007ను సంప్రదించాలన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రెడ్‌క్రాస్ డివిజన్‌గా కోదాడ

● కోదాడ ఆర్డీఓ కిషోర్‌కుమార్

నవతెలంగాణ-కోదాడరూరల్

కలెక్టర్ ఆదేశానుసారం కోదాడ రెడ్‌క్రాస్ డివిజన్‌గా ఏర్పాటు చేస్తున్నామని ఆర్డీఓ కిషోర్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతనంగా ఏర్పడిన కోదాడ డివిజన్‌లో ఆగస్టు 2 ఎలక్షన్లు నిర్వహించనున్నట్టు తెలిపారు.డివిజన్‌లో సుమారు 130 మంది రెడ్‌క్రాస్ సభ్యులు ఉన్నారని తెలిపారు.వారిలో 12 మందిని ఎన్నుకుంటారని, వీరిని కోదాడ డివిజన్ మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ప్రకటిస్తారని ఈ 12 మంది సభ్యులలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, ట్రెజరీ, జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకుంటారని తెలిపారు.మిగతా వారు సభ్యులుగా ఉంటారని తెలిపారు.

నవతెలంగాణ
సూర్యాపేట
3 మంగళవారం 11 జులై 2023

ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈనెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాఠశాల కళాశాల బందును జయప్రదం చేయాలని సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.చందర్‌రావు కోరారు.సోమవారం బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిసంఘం నాయకులు రమేశ్,నాగరాజు, చిన్నబాబు, గోపి, మీరా తదితరులు పాల్గొన్నారు.



చేపల పెంపకంపై యువత ఆసక్తి చూపాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జిల్లా వ్యాప్తంగా నీటి వనరులు పుష్కలంగా అందుబాటులో ఉంటుంటుండంతో చేపల పెంపకంపై యువత ఆసక్తి చూపాలని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త బి లవకుమార్ అన్నారు.మండలపరిధిలోని జల్మాలకుంటతండాలో సోమవారం కెవికె వారి ఆధ్వర్యంలో జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రొఫెసర్ డాక్టర్ హీరాలాల్ చౌదరి, అతని సహోద్యోగి డాక్టర్ కేహెచ్ అలీకున్ని యొక్క సహకారాన్ని గౌరవించడం,స్మరించుకోవడం కోసం జాతీయ మత్స్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.వారి కృషి ఫలితంగా ఆక్వాకల్చర్‌లో విప్లవానికి దారి తీసి దేశంలో నీలివిప్లవం సాధించగలిగామని తెలిపారు.కేవీకే ద్వారా యువతకు, రైతులకు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ వారి సహకారంతో మత్స్యపరిశ్రమలో జిల్లావ్యాప్తంగా 300 పైగా రైతులకు స్వల్ప దీర్ఘకాలిక శిక్షణ ఇచ్చామని తదుపరి చేపల చెరువులు నిర్మించదలచిన రైతులకు తగు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఏ.కిరణ్, సీహెచ్.నరేశ్, జల్మాల్‌కుంట గ్రామరైతులు డి.నాగేందర్, డి.దేవ్లా, నవీన్, రమణ, లక్ష్మణ్, శంకర్, బోడు, జేతురాం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మా భూమిని ఇప్పించండి

● అధికారులను వేడుకుంటున్న రైతులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తాము కొన్నేండులగా కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడం పట్ల చేసుకున్న వ్యక్తుల నుంచి మాకు ఇప్పించాలని కోరుతూ తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన రైతులు, మాజీ సర్పంచ్ గొలుసుల పెద్దులు, గొలుసుల మల్లయ్యతో పాటు కొండ వీరయ్య, గొలుసుల వెంకన్న కోరారు.సోమవారం మండలపరిధిలోని తొండ గ్రామ శివారులో448,459,460 సర్వే నెంబరు భూమి ఆవరణలో వారు విలేకర్లతో మాట్లాడారు.30 సంవత్సరాల కింద తొండ గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు దగ్గర తాము భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్నప్పటికీ కావాలనే తప్పుడు పట్టాలు సృష్టించి తమ గ్రామానికి చెందిన జై వీర్‌రావు అనే వ్యక్తి అధికారుల అండతో అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు.గతంలో పట్టా చేసుకున్న విషయాన్ని నిలదీసినందుకు తమపై జైవీర్‌రావు తన అనుచరులతో దాడులు చేశారని ఆరోపించారు.గతంలో తమ భూమి అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ గతంలో కలెక్టర్‌తో పాటు తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు.గతంలో కలెక్టర్ ట్రిపునల్ కోర్టులో తీర్పును తమకే అనుకూలంగా ఇచ్చారని వివరించారు.ఇప్పటికైనా అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి పట్టాను రద్దుచేసి తమ భూమిని తమ ఇప్పించాలని వారు కోరారు.

తిరుమలగిరి ఎస్సైగా ప్రసాద్



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి నూతన ఎస్‌ఐగా వై.ప్రసాద్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ గతంలో పని చేసిన ఎస్‌ఐ ఎం.శివకుమార్ సూర్యాపేటకు బదిలీపై వెళ్లగా నూతనకల్లో పనిచేస్తున్న ప్రసాద్‌ను జిల్లా పోలీసు అధికారులు తిరుమలగిరికి బదిలీ చేశారు.కాగా ఆదివారం బాధ్యతలు చేపట్టడంతో పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ప్రసాద్ మాట్లాడుతూ తిరుమలగిరి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని చెప్పారు.ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే తమకు నేరుగా ఫిర్యాదు చేయాలని కోరారు.

తప్పిపోయిన యువకుడు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన సుంకరి ప్రసాద్ 24 ఈనెల 7వ తేదీన తప్పిపోయినట్లు ఆయన తల్లి సుంకర కనకమ్మ సోమవారం ఫిర్యాదు చేసిందని ఏఎస్సై లింగారెడ్డి తెలిపారు.బట్టలు ఇస్త్రీ చేయించుకొని వస్తానని చెప్పి బయటికి వెళ్లిన ప్రసాద్ తిరిగి రాలేదని పేర్కొంది.పోలీసులు కేసు నమోదు చేశారు.



ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-కోదాడరూరల్

సమస్యలు పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు ఐక్యం కావాలని, తద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు మిట్టగనుపుల ముత్యాలు అన్నారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న టోకెన్ సమ్మెలో భాగంగా పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేతనం పెంచి నేటికి అమలుచేయక పోవడం దారుణమన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీసవేతనం నెలకు రూ.25 వేలివ్వాలని కోరారు.20 ఏండ్లవుతున్నా కనీసం వారి గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.వెట్టి చేయించు కుంటున్నారే తప్ప శ్రమకు తగ్గ ఫలితం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం టౌన్ అధ్యక్ష కార్యదర్శులు గురజాల తిరుపతమ్మ, సుంకరఅన్నపూర్ణమ్మ పుష్ప, నాగలక్ష్మి, ధనలక్ష్మి కుమారి, బుజ్జి,వెంకటరామ, సైరమ్మ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి పచ్చతోరణంగా తెలంగాణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

హరితహారంతో దేశానికి పచ్చతోరణంగా తెలంగాణ మారిందని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు, చిట్టేపు నారాయణరెడ్డి, దంతాల వెంకన్న, పొదిల నాగార్జున, జింకల నాగరాజు, శ్రీను, సైదులు, వెంకన్న, పాండు, వార్డుసభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకిచ్చిన హామీలు అమలు చేయాలి

● కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం, మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సభ్యత్వం ఉన్న కల్లు గీత కార్మికులందరికీ మోటార్ బైకులు ఇవ్వాలని కోరారు.సేఫ్టీ మోకులు,కుల వృత్తిదారులకు ప్రభుత్వం చేస్తామన్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.సొసైటీలకు భూమి,కల్లుకు మార్కెట్,జిల్లా కేంద్రంలో నీరా, తాటి ,ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు రూ.5 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు.రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏలుగూరి గోవింద్, మడ్డి అంజిబాబు మాట్లాడుతూ 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ హరితహారంలో పోట్టి వంగడాల హైబ్రిడ్ మొక్కలు నాటాలన్నారు.ప్రతిసొసైటీకి కమ్యూనిటీ భవనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా



ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం, తుమ్మల సైదయ్య, ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, కొండ అన్నపూర్ణ, కారింగుల సైదమ్మ, తండ రమేశ్, బట్టిపల్లి నాగమల్లయ్య,బోడబట్ల జయమ్మ, పొడిశెట్టి సైదులు ,అబ్బగాని కాశయ్య, కాసాని వీరస్వామి, మామిడి భద్రమ్మ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆకుల రమేశ్, పోలంపల్లి వీరయ్య, నోముల వెంకన్న, బెల్లంకొండ ఇస్తారి, పోలంపల్లి శ్రీనివాస్, మండవవెంకన్న, బోడసైదులు, బోడ పరుశరాములు, నకిరేకంటి శ్రీను, మండవసైదులు,చెన్నగాని ఉస్మాన్, బత్తిని రాములు, మూల ఎల్లయ్య వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో నూతన సాంకేతికత వైపు రైతులు మొగ్గుచూపాలి

● శ్రీ చాటోపాధ్యాయ, కన్సల్టెంట్ ఐసీఏఆర్ హైదరాబాద్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో వీవై సామాజిక సేవా సంస్థ, జాతీయ వరి పరిశోధన సంస్థ హైదరాబాద్ వారు సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు డ్రమ్ సీడర్, వేద జల్లే పద్ధతిలో వరి సాగు కార్యక్రమంపై అవగాహన చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీ చాటో ఉపాధ్యాయ, నరేష్ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై వ్యవసాయరంగంలో వస్తున్న నూతన సాంకేతికతను,



ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయడంలో భాగంగా, డ్రం సీడర్, కరివేద పద్ధతిలో వరి సాగు చేపట్టడం జరిగిందన్నారు.ఈ పద్ధతిలో నారుద్వారా నాటు వేయడం కాకుండా నేరుగా వరిగింజలు వేదజల్లుకోవచ్చున్నారు.దీంతో ఎకరానికి కేవలం 10 కేజీల వరి విత్తనం సరిపోతుందని, ఈవిధంగా 25 రోజుల నుండి 30 రోజుల సమయం ఆదా అవుతుందన్నారు. రైతుకు, నాటు కూలీల ఖర్చులు, విత్తన ఖర్చు కూడా తగ్గుతుందని, ప్రస్తుత పరిస్థితులలో కూలీల కొరత ఉన్నందువల్ల, ఈ పద్ధతిలో రైతులు వరి సాగు చేయడం చాలా శ్రేష్టకరమన్నారు.దీనిలో ప్రధానంగా కలుపు సమస్యను నివారించడం కోసం రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.విత్తనం విత్తిన ఐదు రోజుల లోపు కలుపు నివారణ కోసం 400 ఎంఎల్ ప్రేటాలక్లోర్, 25 రోజులలోపు వివాయ ,నామిని గోల్డ్ వంటి కలుపు నివారణ మందులు వాడాలని సూచించారు.ఈ పద్ధతిలో పెట్టుబడి తగ్గడమే కాకుండా పంట కూడా మంచి ఏపుగా ఎదిగి ఎక్కువ పిలకలు వచ్చి దిగుబడి పెరుగుతుందని వివరించారు.అనంతరం డ్రమ్‌సీడర్ పద్ధతిలో సాగు చేసిన రైతు బంగారు శ్రీను వరిక్షేత్రం సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆ సంస్థ అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ పంట సాగు విధానంలో రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు టి.రమేశ్,కె.రమేశ్, శ్రీధర్,దాసులతో పాటు స్థానిక రైతులు రాంరెడ్డి, ఉపేందర్, శ్రీనివాస్, యాకన్న, లింగస్వామి,సత్యనారాయణ, ఐలయ్య పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ముందుగా ఈవీఎం,వీవీప్యాట్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రజలకు ఈవీఎం, వీవీపాట్స్‌పై వాహనాల ద్వారా పోలింగ్ బూతులవారీగా అవగాహన కల్పించాలని సూచించారు.హరితహారంలో భాగంగా ఇరిగేషన్ భూములలో ఎక్కువగా దశాబ్ది వనాలు నాటాలని ఇబ్బందులు ఉంటే ప్రత్యేక అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.పౌర సరఫరా అధికారులు రైస్ మిల్లులకు తనిఖీలు చేయాలని అలాగే సీఎంఆర్ రైస్ వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.వివిధ రకాల భూసమస్యలపై మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా వివిధ స్థాయిల్లో గ్రామాల పరిశుభ్రత, ఇంకుడుగుంతల నిర్మాణం, అలాగే ఎస్‌హెచ్‌జీ ద్వారా గృహస్తులకు తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.పంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా ఎక్కడకూడా రోజువారీ పారిశుధ్యపనులకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈనెల 24న సీఎం పర్యటన ఉన్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.అలాగే నూతన కలెక్టరేట్ ప్రారంభం అనంతరం తేదీ 25 నుండి 27 వరకు శాఖల వారీగా కేటాయించిన విధంగా అన్ని కార్యాలయాలు మార్చాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 56, ఇతర శాఖలకు సంబంధించి 12 మొత్తం 68 దరఖాస్తులు అందాయని ,ఆ దరఖాస్తులను పరిష్కార దిశగా సంబంధిత అధికారులకు పంపించామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, సీపీఓ జి.వెంకటేశ్వర్లు,డీపీఓ యాదయ్య, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి,ఏడీఏ రామారావునాయక్, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపు అంచులలో ట్రాన్స్‌ఫార్మర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని తోగర్రాయి, కూచిపూడి గ్రామాలలో ప్రమాదపు అంచులలో ట్రాన్స్ఫర్మర్స్ ఉండడం వలన గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.తోగర్రాయి గ్రామంలోని రెడ్డిబజార్‌లో బండపై ట్రాన్స్‌ఫార్మర్ పెట్టి చాలా కాలం గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని గ్రామస్తులు తెలుపుతున్నారు. అంతేకాకుండా చిన్నపిల్లలు పట్టుకుంటే అందుతాయి.గత సంవత్సరం నుండి లోవోల్టేజీ సమస్యతో చాలా ఇబ్బందులకు గురి







అవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. వర్షం పడితే కరెంటు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ట్రాన్స్‌ఫార్మర్ చుట్టుపక్కల ఎర్త్ వస్తదేమోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.కూచిపూడి గ్రామంలో రోడ్డుకు అడ్డంగా రాకపోకలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.అంతేకాకుండా పట్టుకుంటే చేతికి అందే విధంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు.ఆ రోడ్డులో నడవాలంటే బిక్కుబిక్కుమంటూ నడుస్తున్నామని ప్రజలు తెలుపుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడంతో పాటు లోవోల్టేజీ సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వెంకన్న అంతిమయాత్రలో ఎంపీ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు చిత్తలూరి వెంకన్న (53) ప్రమాదవశాత్తు కాలుజారి తాటిచెట్టుపై నుండి కింద పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం అంతిమయాత్రలో పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించారు.రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు.మృతుని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, జిల్లా నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి, మండలనాయకులు పసుపులేటి వెంకట్‌రెడ్డి, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ మండల నాయకులు దొనకొండ రమేష్,కొంపెల్లి శ్రీనివాస్,పంది శ్రీనివాస్ ,మామిడి సోమయ్య,బిక్కి శ్రీనివాస్,



చిత్తలూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 11, 12వ తేదీలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల టోకెన్ సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొనాలని నీలా రామ్మూర్తి అన్నారు.సోమవారం ఎంఈఓ కార్యాలయం,పలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.పెంచిన వేతనాలు అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి,అవసరమైన వంట గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల రుద్రమ్మ, మంగమ్మ,సమ్మక్క, కృష్ణవేణి తదితర మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



నేరెడుచర్లలో...



మఠంపల్లిలో...

మఠంపల్లి : ఈనెల 10,11,12వ తేదీల్లో నిర్వహించనున్న మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మెను జయప్రదంచేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10,11,12 తేదీల్లో జరుగుతున్న నిరవధిక టోకెన్ సమ్మె సోమవారం మండలకేంద్రంలో చేపట్టారు.కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ రన్‌మియా,కార్మికులు గుండెపొంగు ధనమ్మ, ఈరమళ్ళ శాంతకుమారి. కొమ్ము పద్మ, కె.పుష్ప, చింతలసత్యవతి, పిల్లిలత, మామిడిరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

● కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 78 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ 52, ఎస్సీ సంక్షేమం 4, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 6, నీటిపారుదల శాఖ 3, ఉపాధి కల్పన 2, వైద్య ఆరోగ్య శాఖ, సర్వే ల్యాండ్ శాఖ, దేవాదాయశాఖ, చేనేత, మత్స్యశాఖ, పంచాయితీరాజ్, మైన్స్ శాఖ, విద్య, మహిళా శిశు సంక్షేమం, జిల్లా పంచాయితీ అధికారి శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ -భువనగిరిరూరల్

స్థానిక జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సోమవారం బీబీనగర్ మండలం గూడూరుకు చెందిన సాయి రెడ్డికి 28,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన మనోహర్‌కి రూ.11వేలు, రామచంద్రపురం గ్రామానికి చెందిన నవీన్‌కి రూ.12వేల చెక్కులను అందజేశారు. సీఎం రిలీఫ్ ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య , మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్, గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ బద్దం అంజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గీతకార్మికునికీ లక్ష ఆర్థిక సహాయమందించాలి

● కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాష్ట్రంలోని ప్రతి గీత కార్మికునికీ రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేయాలని , వృత్తిలో ప్రమాదాలు నివారించడం కోసం సేఫ్టీమోకులను ఉచితంగా అందించాలని, మోటార్ సైకిల్ ఉచితంగా ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గౌడ ఆత్మీయ సమ్మేళనం పెట్టి గీత కార్మికులకు సహజ మరణం పొందిన వారికి ఐదు లక్షల , గీతన్న బీమా పథకం ద్వారా అందిస్తామని, ఉచితంగా మోటార్ సైకిల్ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. సేఫ్టీ మోకులు ఇస్తామన్నారు. గౌడ సంక్షేమం కోసం కార్పొరేషన్‌కు నిధులు కేటాయిస్తామని వాటి ద్వారా యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీనిచ్చారని తెలిపారు. జిల్లాలోని నందనం గ్రామంలో శంకుస్థాపన చేసిన తాటి ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని వెంటనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, దూపాటి వెంకటేష్, నేమిలే మహేందర్, గాజుల ఆంజనేయులు, బత్తిని బిక్షం, అంతటి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య, మోరిగాడి రమేష్, కోరుకోప్పల కృష్ణయ్య, కొక్కొండ లింగయ్య, భావన పెల్లి బాలరాజు, ఎరుకల బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు కోల వెంకటేష్, పాండవుల లక్ష్మణ్, బత్తిని సత్యనారాయణ, పాండల మైసయ్య, మట్ట బాలరాజు, శ్రీదర్, పబ్బతి మల్లేష్, రేకల లక్ష్మి నారాయణ, ఎర్ర రవీందర్, పులి బిక్షం, బొడిగే బిక్షపతి, కొల కృష్ణ, గండమల్ల ఉపేందర్, సీసా కృష్ణ, కొండ అశోక్ , పరకాల అంజయ్య, పూజారి కుమార స్వామి, సుదగాని రామచంద్రయ్యా, మిట్ట శంకరయ్య, చెరుకు బాలరాజు, కుర్మిండ్ల ఈశ్వర్, మారగాని అశోక్, బుర్ర యాదగిరి, గడ్డమిది నిఖిల్, వెంకటేష్, రంగ కొండల్, బండి మహేష్, తండా పాండు, రంగయ్య పాల్గొన్నారు.

అంగన్ వాడీ ఉద్యోగులకు

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



అంగన్ వాడీ ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలనీ, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఐసీడీఎస్ కి బడ్జెట్లో నిధులు పెంచాలని,కనీస వేతనం 26000 ఇవ్వాలని,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూ టి అమలు చేయాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్ ఇండియా కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం భువనగిరిపట్టణంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసీడీఎస్ రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించటంలేదని కేవలం 20 వేల కోట్లు మాత్రమే కేటాయించారని,ప్రతి సంవత్సరం నిధులలో కోత విదుస్తుందని విమర్శించారు.అంగన్ వాడీ ఉద్యోగులకు పని భారం విపరీతంగా పెరిగిందని కానీ కనీస వేతనం మాత్రం ఇవ్వడం లేదన్నారు. 45వ ఐ ఎల్ సి ప్రకారం ,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు.నూతన జాతీయ విద్యావిధానం పేరుతో అంగన్ వాడీ కేంద్రాలను పాఠశాలలో విలీనం చేస్తూ ,నిధులు తగ్గిస్తూ ఎత్తివేయాలని ప్రయత్నిస్తుందని ఎన్ఈపిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న టీఏ,డీఏలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలువెరు రమాకుమరి, సీఐటీయూ జిల్లా కోశాధికారి దొనూరి నర్సిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ఆలేరు పట్టణ కన్వీనర్ మొరిగాడి రమేష్, నాయకులు కల్పన,మాధవి,పద్మ పాల్గొన్నారు.



నెలలు గడుస్తున్న ఇవ్వని ఇండ్లు

● డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి

భువనగిరి పట్టణం సింగన్నగూడెంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు నెలలు గడుస్తున్నా ఇవ్వడంలేదని, దీనికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నిర్లక్ష్యమే కారణమని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శించారు .సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు.నెల రోజుల లోపు ఇండ్లకు మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించి పంపిణీ చేయాలని, లేనిపోంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భిక్షాటన చేసి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మండల అధ్యక్షులు జంగయ్య బ్లాక్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్, రాములు, కృష్ణ యాదవ్ కోళ్ల గంగాధర్, బిసుకుంట్ల సత్యనారాయణ, కుక్కదుగ్గు సోమయ్య ,పిట్టల బాలరాజ్ గుర్రాల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఆబేద్ అలీ ,నసీర్. తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు చెల్లించేంత వరకు పోరాటం ఆగదు

● మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ పావని

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు చెల్లించేంతవరకు పోరాటం ఆగదని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో వంట కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఏఓ మందడి ఉపేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు 10 నెలలు గా కోడి గుడ్ల బిల్లులు, గౌరవ వేతనాలు, వంట బిల్లులు పెండింగులో ఉన్నాయని అవి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు నళిని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, నాయకులు గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్నా కృష్ణ ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షురాలు వసంత సంధ్యా, లక్ష్మీ అనసూర్య, లలిత్, నర్మల, సునీత, అండాలు, పర్వీన్ పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన డీఆర్‌డీఓ

● ప్రభుత్వ పథకాలపై సమీక్ష

నవతెలంగాణ -భువనగిరి రూరల్

ఎంపీడీవో కార్యాలయాన్ని డీఆర్‌డీఓ టి.నాగిరెడ్డి సందర్శించి ప్రభుత్వ పథకాలను పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం వాటర్ సోర్స్, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే పై సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలు పనిచేసేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ అనురాధ దేవి, ఉపాధి హామీ ఏపీఓ బాలస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఈనెల 13న ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో , వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో బిఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, రాష్ట్రపశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత,రాష్ట్ర మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు,ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,నార్ముల్ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. బీఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఇక సంఖ్యల హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ డైరెక్టర్లు గుండ్లగూడం సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, కుండే సంపత్, పత్తి వెంకటేష్, బి ఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, దయ్యాల సంపత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులు ఐక్యతతో విజయం సాధించాలి



● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -రామన్నపేట

గ్రామపంచాయతీ కార్మికులు ఐక్యతతో సమ్మెను కొనసాగించి విజయం సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి, సంఘీభావం తెలిపి, సంపూర్ణ మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన భాస్కర్, బల్గూరి అంజయ్య, నకిరెకంటి రాము, మండల నాయకులు శుభకోటి శ్రీనివాస్ చారి, బొడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య, ఎండి బాబు, పాలెం స్వామి, మెండే లావణ్య, కోయగూరి ఆంజనేయులు, ముత్యాల సాయిలు, బొడ్డు రమేష్, అంబేద్కర్, కాడే యాదమ్మ, మంచాల రేణుక, కడారి భాగ్య, ఉక్కుర్తి లక్ష్మమ్మనల్ల సుగుణమ్మ, బూడిది మారయ్య, ఆవనగంటి మహేష్, బాచుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఐదు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న దీక్ష శివరాన్ని సోమవారం వారు సందర్శించి, కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీల యాదయ్య, టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, మండల కార్యదర్శి రాపోలు బలరాములు, వెల్లంకి గ్రామశాఖ అధ్యక్షులు పోచబోయిన నరసింహా, రామన్నపేట పట్టణ అధ్యక్షులు దిండిగల్లా రాములు పాల్గొన్నారు.

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల శిబిరాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాసు శ్రీధర్ సందర్శించి, కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మంచిరాజు శరత్ చందర్, నాయకులు నోముల మారయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని గత కొద్దిరోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న దీక్ష ఉద్దేశించి గ్రామపంచాయతీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు సుధాకర్



మాట్లాడుతూ..ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, పీఆర్సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి 19 వేల రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతురాజు జాంగిర్, మండల కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మోటకొండూరు:తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 5వ రోజు కొనసాగింది. జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సమ్మెకు సీపీఐ నాయకులు బోలాగాని సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ కొల్లూరు అంజనేయులు ,నాయకులు ఆలేటి బాలరాజు , జివిల్కపల్లి గణేష్, బీరకాయల మధు, జేఏసీ కార్మికులు గోసంగి పరమేశ్వర్ ,బోగారం వీరస్వామి, వేముల విట్టల్ ,బొట్ల గణేష్, కాసగళ్ల రవి ,ఇంద్రాల రామచంద్రు ,మారబోయిన అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ :గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ ఆలేరు మండల సిబ్బంది నిర్వహిస్తున్న ఐదవ రోజు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు సుంచు యాకుబ్, ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట:రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది 5 వ రోజు సమ్మెలో భాగంగా సోమవారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ మద్దతు మద్దతు తెలిపారు. అదేవిధంగా బీఎస్పీ మండల అధ్యక్షులు కొమ్ము ప్రకాష్, జిల్లా అధ్యక్షురాలు కొమ్ము సరిత, అశోక్, మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాకళ్ల కనకయ్య ,కొలంపాక బాలయ్య. మేక ఉపేందర్, సిబ్బంది వేముల హేమలత .మడోత్ వసంత, పెద్దోళ్ల వరలక్ష్మీ ,ఎడ్ల రాము ,ఎడ్ల లక్ష్మణ్ , మాచర్ల రాజయ్య, కోయ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్:గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం ఐదో రోజుకు చేరింది. ఈ సమ్మెకు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, జిల్లాకమిటీ సభ్యులు మంచాల మధు మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు మాంద్ర శ్రీను, గుడ్డేటి పాపయ్య, ఎర్ర రాజు, బిక్షపతి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, కారోబార్లు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఇసుక ఆపకుంటే..రైతులతో కలిసి లారీలు తగలబెడతాం



● రూ.2వేల కోట్లతో మంజూరు చేసిన హైవే ఇసుక మాఫియా కోసమా

● 45 రోజుల్లో ప్రభుత్వం పోతే మంత్రులు, ఎమ్మెల్యేలంతా మాజీలే..

● భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

తుంగతుర్తి నియోజకవర్గంలో మంత్రి, ఎమ్మెల్యే కనుసన్నల్లో నడుస్తున్న ఇసుక మాఫియాను ఆపకుంటే రైతులతో కలిసి లారీలు తగలబెడతామని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. రూ.2200 కోట్లతో మంజూరు చేయించిన హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు గౌరెల్లి టు భద్రాద్రికొత్తగూడెం ఎన్ హెచ్ 930పీ జాతీయ రహదారి పనులను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాటిమట్ల ఎక్స్ రోడ్ వద్ద పరిశీలించారు. రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టు సంస్థ సిబ్బంది, అధికారులతో పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిని తామే మంజూరు చేయించామని మంత్రి, ఎమ్మెల్యే చెప్పుకుంటుడటంతో ఎంపీ వెంకటరెడ్డి విలేకరుల ముందు అధికారులను, కాంట్రాక్టు సంస్థ సిబ్బందిని జాతీయ రహదారిని ఎవరు మంజూరు చేయించారని అడగ్గా వారు ఎంపీ వెంకటరెడ్డి మంజూరు చేయించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన యాదాద్రి కలెక్టర్ పమేలా సత్పతితో ఫోన్లో మాట్లాడి ఇసుక అక్రమ రవాణా ను వెంటనే నిలిపి వేయించాలని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను ప్రధాని, కేంద్ర మంత్రులతో మాట్లాడి రూ.2200 కోట్లతో జాతీయ రహదారి మంజూరు చేయించింది ఇసుక మాఫియా కోసమా అని ప్రశ్నిస్తూ బిక్కేరు, మూసీ నుంచి ఇసుక అక్రమ రవాణాను ఆపకుంటే కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 45 రోజుల్లో ప్రభుత్వం రద్దు కాబోతోందని, మంత్రులు, ఎమ్మెల్యేలంతా మాజీలవుతారన్నారు. ఈ ప్రాంత ఎంపీగా రహదారుల అభివద్ధితో పరిశ్రమలు వచ్చి రవాణాతో సేవలు పెరిగి గ్రామీణ ప్రాంతాలు అభివద్ధి చెందుతాయన్న లక్ష్యంతో పార్లమెంట్ లో ఎన్నోసార్లు మాట్లాడానని, ప్రధాని, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిసి విన్నవించగా జాతీయ రహదారి మంజూరు చేశారని, మొదటి ఫేజ్ లో యాదాద్రి జిల్లా వలిగొండ నుంచి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ -విజయవాడ రహదారిని ఆరు లేన్లుగా మంజూరు చేయించానని, ఎంపీ వెంకట్ రెడ్డి అభ్యర్ధనతోనే జాతీయ రహదారులు మంజూరు చేసి నిధులు కేటాయించామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరే చెప్పారని, గల్లీ తప్పితే ఢిల్లీ తెలియని మూడడుగుల మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ తామే మంజూరు చేయించామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తాను ఫ్లయిట్ టికెట్ వెయిస్తానని, ఎవరు మంజూరు చేయించారో ఢిల్లీలోనే తేల్చుకుందామని ఛాలెంజ్ చేశారు. ఇసుక మాఫియా, వైన్ మాఫియాతో మంత్రి జగదీష్ రెడ్డి అక్రమంగా రూ 3 వేల కోట్లు సంపాదించాడని, శంషాబాద్ దగ్గర 80 ఎకరాల భూమి కొన్నాడని, ఫామ్ హౌజ్ లు ఉన్నాయని, వాటిని డ్రోన్ తో తీసిన సినిమా త్వరలోనే బయటకు వస్తుందన్నారు. మంత్రి జగదీశ్ రెడ్డి అక్రమ సంపాదనతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ పోటీ పడుతుండు అన్నారు. కోమటిరెడ్డి బెంజ్ కారులో తిరుగుతాడు అని నన్ను విమర్శిస్తున్నారు నేను 30 ఏళ్ల క్రితం యూత్ కాంగ్రెస్ లో ఉన్నప్పుడే బెంజ్ కారు లో తిరిగానని, కష్టపడి వ్యాపారాలు చేసి సంపాదించాను కానీ బస్ చార్జీలు లేని జగదీష్ రెడ్డి లాగా అక్రమంగా వేల కోట్లు సంపాదించలేదని విమర్శించారు. తుంగతుర్తి, నాగారంలో ఎంతోమంది పేదలు చనిపోతే మంత్రిగా ఒక్కరికైనా సాయం చేశావా అని, ఎంపీగా నేను ఎంతోమందికి ఆర్థిక సాయం అందించానని, ఎంతసేపు మీకు డబ్బు సంపాదనపైనే ధ్యాస అన్నారు. నిధుల మంజూరు విషయంలో కేటీఆర్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ఎమ్మెల్యే గాదరి కిశోర్ తుంగతుర్తి కి రూ.6వేల 800 కోట్లు తెప్పించుకున్నాడని, పోయినసారి 2వేల మెజార్టీతోనే గెలిపించారని, ఈసారి 40వేల మెజార్టీతో గెలిపించాలని అమెరికాలో చదువు కొని వచ్చిన కేటీఆర్ మాట్లాడితే అర్థం ఉండాలని, ఇసుక మాఫియా ఎమ్మెల్యేను ప్రజలు 40 వేల మెజార్టీతో గెలిపించాలా కేటీఆర్ అని ప్రశ్నించారు. పనికిరాని మంత్రి, ఎమ్మెల్యే నాలుగు పార్టీలు మారిన గుత్తా సుఖేందర్ రెడ్డి బయటకు వస్తే 12 కార్లు వెంటేసుకుని తిరుగుతున్నారని, గాలిలో వచ్చినోళ్లు గాలిలోనే పోతారన్నారు. అక్రమాలు ఆగాలన్నా, తెలంగాణ లూటీ ఆగాలన్నా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్య మంత్రి గా ఎవరున్నా మొదటి సంతకం రూ.4 వేల పెన్షన్ పైనే పెడతామన్నారు. ఈ నెల 20న కొల్లాపూర్ లో ప్రియాంక గాంధీ సభ జరుగుతుందని, ఆ సభ లో బీసీ డిక్లరేషన్ ప్రకటించబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల గుండెపోటుకు గురైన మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని డ్రైవర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సమీర్ ను ఎంపీ వెంకట్ రెడ్డి పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు అండెం సంజీవరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, పైళ్ల నర్సిరెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు శిథిలం.. పట్టుతప్పితే ప్రమాదం

నవతెలంగాణ -బొమ్మలరామరం

నిత్యం పదుల సంఖ్యలో రాక పోకలు సాగించే వాహనాలతో రద్దీగా ఉండే రహదారి శిథిలమైంది. దారంత గుంతలేర్పడి ప్రమాదకరంగా మారింది. మండలంలోని చీకటిమామిడి నుండి మర్యాల గ్రామం వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర ఇక్కడ నుండి భారీ వాహనాలు పోవడంతో రోడ్డు పాడయింది. ఈ మార్గం మీదనే నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారు.రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే ప్రాణం అర చేతిలో పెట్టుకొని వెళ్తున్నారు..ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మున్సిపాలిటిలో కౌన్సిలర్లు సోమవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి, బీర్ల ఐలయ్య సమక్షంలో తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య మున్సిపల్ ఐదవ వార్డు కౌన్సిలర్ వాణి భరత్ గౌడ్ కు, యాదగిరిగుట్ట పట్టణంలోని 100మందికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఇంకా ముఖ్యమైన నాయకులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజల ఓట్లతో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లను మభ్యపెట్టి చైర్మెన్ పదవి ఇస్తామని,నిధులు ఇస్తామని చెప్పి ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో నిధుల కోసం మాట్లాడాలని తీసుకొనివెళ్లి కండువా కప్పారన్నారు. మభ్యపెట్టి పార్టీలో జాయిన్ చేసుకుంటే వారు అక్కడ ఉండలేక తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ వాణి భరత్ , మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, కౌన్సిలర్ యం.మల్లేష్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

రుణ మంజూరు పత్రాలు పంపిణీ

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మంజూరైన రుణ మంజూరు పత్రాలను లబ్దిదారులకు సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రామ్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ సుధా హే మహేందర్ గౌడ్, దాతర్ పల్లి సర్పంచ్ బైరగాని చిన్నపుల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆందోల్ మైసమ్మ దేవాలయంలో అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ బోనాల వార్షికోత్సవంలో భాగంగా సోమవారం గణపతి పూజ, సామూహిక కుంకుమార్చన, పూర్ణాహుతి హెూమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌ఛార్జీ కార్యనిర్వహణ అధికారి సల్వాది మోహన్‌బాబు, అభివృద్ధి కమిటీ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెల్వర్తి యాదగిరి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, అభివృద్ధి కమిటీ సభ్యులు మల్కాజిగిరి బాబు, అత్తాపురం ప్రతాప్‌రెడ్డి, ముదిగొండ శంకరయ్య, సుంకరి రమేశ్, కొక్కు నవీన్‌కుమార్, పిల్లి ఎర్రయ్య, బండారు పొన్నయ్య, కొయ్యడ శ్రీధర్‌గౌడ్, ఈడ్దుల మహేందర్, పెరుమల్ల రాజు, చిట్టెంపల్లి చంద్రశేఖర్, బొర్ర జంగారెడ్డి, చింతపట్ల మైసమ్మ, అన్నదాన దాత కొమిరిశెట్టి విజయ్‌కుమార్,శిరీష పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హాలియా

విద్యారంగ సమస్యల పరిష్కారానికి జూలై 12 న పాఠశాలలు జూనియర్ కళాశాలల రాష్ట్రవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్‌బాబు, ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోరే రమేష్ అన్నారు.సోమవారం వారు విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులు నియంత్రించాలని,టీఆర్టీ అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థలలో కనీసం మౌలిక సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్‌చేశారు.ప్రభుత్వ పాఠశాలల మూసివేతను మానుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అనుముల మండల కమిటీ సభ్యులు చందు, నాగరాజు, నరేష్,ఏఐఎస్ఎఫ్ కమిటీ సభ్యులు స్థాయి నాగేందర్, దత్తు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్డీస్ ల్యాబ్ వారి అధ్వర్యంలో జాబ్‌మేళా

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కెఆర్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రెడ్డీస్ ల్యాబ్ వారి జాబ్ మేళా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు సోమవారం ప్రారంభించారు.జాబ్‌మేళాకు రెడ్డీస్ ల్యాబ్ కంపెనీ ప్రతినిధులు మోహన్‌రావు, వెంకట్‌రెడ్డి నిర్వహించారు.మేళాకు సుమారుగా 50 మంది నిరుద్యోగ యువతి, యువకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి వి.వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రావణి, ఇతర కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బాలికలపై వివక్ష విడనాడాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఆడపిల్లలపై ఆంక్షలు విడనాడాలి, బాలికల పట్ల వివక్షను విదనాడలని, అబ్బాయి, అమ్మాయి సమానమేనని, సమాజంలో అందరూ ఒకటేనని మండల వైద్యాధికారి వందన అన్నారు.మార్పు సొసైటీ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్,దళిత ఉమెన్ కలెక్టివ్ వారి సహకారంతో తిరుమలగిరి మండలంవెలిశాల గ్రామ ఉన్నత పాఠశాల లో జరిగిన లింగవివక్షత, బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బాలకమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ అందించిన శానిటరీ నాప్‌కిన్స్‌ను అందజేశారు. ఆరోగ్య సమ స్యలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చునాయక్, ప్రధానో పాధ్యాయులు శ్రావణ్‌కుమార్, సూపర్‌వైజర్ రామచంద్రం, స్వరూప కుమారి,మార్పు సొసైటీ బాధ్యులు పోరెళ్ల విప్లవ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కిషోరబాలికలు కమిటీని ఎన్నుకున్నారు.

12న పాఠశాలలు, ఇంటర్ కళాశాల బంద్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు బంద్‌కు పిలుపు ఇచ్చామని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గౌతమి డిగ్రీ కళాశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ , ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.రూ.లక్షల ఫీజులదోపిడీ ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్న ఫీజులను దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఈ సమావేశంలో నాయకులు వినయ్,నాగరాజు,సాయిశ్రీశాంత్, దినేష్, యశ్వంత్, సంజయ్, లోకేష్, తరుణ్,చంద్రశేఖర్, భరత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తిరుమలగిరి

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు.సోమవారం తిరుమలగిరి మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న 5వ రోజు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కార్మికులు బక్కయ్య, నాగయ్య, సైదులు, నాగన్న, రాజు, శోభ,తదితర కార్మికులు పాల్గొన్నారు.

మోతె: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఐదోరోజుకు చేరుకుంది. సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు సంఘీభావం తెలిపి మాట్లాడారు.అదేవిధంగా సమ్మెకు సీఐటీయూ సీనియర్ నాయకులు గుంటగాని ఏసు, వ్యవసాయకార్మిక సంఘం మండలఅధ్యక్షులు కిన్నెరపోతయ్య,డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగుమధు, చేగువేరా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, నాయకులు జలగం తిరపయ్య, టి.అక్కులయ్య, నాగరాజు, కుర్ర ఎల్లయ్య, ఉపేందర్,పి.లక్ష్మీనారాయణ, నాగమణి,ఎల్లమ్మ, సంతోష్, గురవయ్య, స్కైలాబ్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె విరమించవద్దని సీఐటీయూ జిల్లా ఉప్యాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. ఐదవరోజు జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎస్‌కె అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల వీరారెడ్డి, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, ఆర్ . సైదులు, రంగారెడ్డి, పున్నయ్య సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య మరియమ్మ, కాటయ్య, రవి, నాగరాజు, రామారావు, వినోద్, వెంకన్న, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శాంతయ్య, నాగేశ్వరరావు, భూపాల్, గోపులు, అంజి, ప్రసాద్, కొండలు, ఎల్లమ్మ, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మునగాల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెకు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకట్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి గ్రామ పంచాయితీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, జీపీ మండల నాయకులు ఎల్.నాగార్జున, పెడమర్తి నర్సయ్య,టి.ముత్తయ్య, ఎం రాజేష్, ఎం.వెంకన, ఆర్.వెంకన్న, ఎం.ముత్తయ్య,వెంకట్‌రెడ్డి, గోపిరెడ్డి, సాగర్, సైదమ్మ, ఉదయమ్మ, నాగేంద్ర, మరియమ్మ, పార్వతి, రేణుక, యేసు,తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.వంటావార్పు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, గ్రామపంచాయతీ కార్మికులు సీహెచ్.వెంకన్న, జానిపాషా, మల్లికార్జున్, కర్నాకర్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకొనసాగింది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, పంచాయతీ కార్మికుల సంఘం సీఐటీయూ నాయకులు చినపంగి నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, కార్మికులు నకిరేకంటి నరసయ్య, గుగ్గిళ్ళ ఏడుకొండలు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



కోదాదరూరల్‌లో..

కోదాదరూరల్ : గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు సోమపంగు రాధాకృష్ణ అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి రంగా థియేటర్ సెంటర్ వరకు డప్పు వాయిద్యాలతో నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం రంగా థియేటర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గ్రామపంచాయతీ కార్మికులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య, మండలం అధ్యక్షులు ముత్తయ్య, కరీం, కొండలు, రామారావు, నరేష్,చందు,శ్రీను, బాబు, నాగరాజు, లాజరు, సైదులు, పాల్గొన్నారు.

పెదవూర : గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు పెంచాలని బీఎస్పీ నాగార్జునసాగర్ ఇన్‌చార్జి పెంచాలని నాగార్జున సాగర్ బీఎస్పి ఇంచార్జి అదిమల్ల వెంకటేష్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెకు సంఘీభావంతెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు బత్తుల ప్రసాద్, పెద్దవూర మండల అధ్యక్షుడు కుక్కమూడి ముత్యాలు, మండల జనరల్ సెక్రెటరి ఆదిమల్ల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షులు మేధరి,శేఖర్, తరిరవికుమార్,ఎలిమినేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: నాంపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంఎదుట జీపీ కార్మికుల సమ్మెకొనసాగింది.సమ్మెకు పీఎస్ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, రవి, వెంకటయ్య, ఎల్లయ్య, యాదగిరి, జైపాల్ రెడ్డి, నేరెళ్ల లక్ష్మమ్మ, పల్లెటి హరికృష్ణ , రాములు, సాయిలు, బిక్కు, స్వామి, అంజయ్య, పాన్కు, మంగ్లీ, రేణుక, రవి తేజ్, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలో జీపీ కార్మికులు మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లారు.తదనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మెలో కూర్చొని తమ సమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య , గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్కలింగయ్య, పెరుమాండ్ల మంజుల,రాములు,రమేష్, సునీత,పద్మ, పోచమ్మ,నరసింహ,శీను,యాదమ్మ రాములమ్మ, నక్క నరసింహ, ఎడ్ల నర్సింహ, మహేష్, రమణమ్మ,తదితరులు, పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.సమ్మెకు జనసేన నాయకులు కోట్ర గోవర్ధన్ మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాచర్ల నాగరాజు, కనకయ్య,జానీపాషా, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గకేంద్రంలో ఈనెల 14న ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే తెలంగాణ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు మందుల సామేల్ ప్రజలకు తెలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించి తెలంగాణ సహచర ఉద్యమకారులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.సమ్మేళనానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, క్యూన్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ తదితర తెలంగాణ ఉద్యమకారులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యమ సహచరులు ఓరుగంటి సత్యనారాయణ, సర్గం మల్లయ్య, ఎర్రసత్యం, భిక్షం, శ్రీనివాస్, భూపతి వెంకన్న, శ్రీరాములు, నాగరాజు, శ్రీధర్, హేమానాయక్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలకేంద్రంలోని మండల వనరుల కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ తెలిపారు.మండలకేంద్రంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.కనీస వేతనాలను పొందకుండా సామాజిక బాధ్యతతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లల కోసం నిరంతరం ఎంతో ఓర్పుతో, తక్కువ జీతంతో పని చేస్తున్న మహిళా ఏజెన్సీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు.సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించినా రూ.3 వేలు అందని పరిస్థితి ఉందన్నారు.

షీటీమ్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మఠంపల్లి

షీటీమ్స్,సైబర్‌నేరాలపై సోమవారం మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల,కళాశాలలోని విద్యార్థినులకు ఎస్సై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎస్పీ ఎస్.రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇన్‌చార్జి, సూర్యాపేట డీఎస్పీ పరికే నాగభూషణం ఆధ్వర్యంలో కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి సారథ్యంలో హుజూర్‌నగర్ సీఐ వై రామలింగారెడ్డి సహకారంతో పోలీస్ కళాబృందం ద్వారా షీటీమ్స్‌పైన, సైబర్‌నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించా మన్నారు. మహిళలు,పిల్లల భద్రత విషయంలో ఏదైనా ఆపద కలిగినచో షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ చేయాలన్నారు. సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930,సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలు,విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆటాపాటల ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పించారు.షీటీం సిబ్బంది కానిస్టేబుల్ శివరాం, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, గురుకుల పాఠశాల,కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మంజుల, ఏఎస్ఐ సైదులు,హోంగార్డు మనోహర్‌రెడ్డి,కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, నాగార్జున, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాంపాటి శ్రీనివాసరావు తల్లి కాంపాటి గురవమ్మ అనారోగ్యంతో ఉండడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంత రెడ్డి శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబుతో కలిసి సోమవారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయసమితి జిల్లా నాయకులు రాయపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్లు పెండెంవెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు, పాలడుగుసంజీవ్, నెమ్మాది సురేష్, మండల శ్రీనివాస్‌గౌడ్, కాంపాటి రామకృష్ణ, రజనీకాంత్,రమేశ్, దేగల విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లసమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫీల్డ్అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్స్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు శోభారాణి, పుష్పలత, నరసింహ సునంద , నిర్మల , కౌసల్య, లింగం, నాగమణి లు పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పురపాలక సంఘంలోని, కొలనుపాక రోడ్డు లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ సమీపంలోని భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారని, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, పుసలోజు కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ఇద్రీస్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, బ్రహ్మచారి , శివా చారి , సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బేడబుడగ జంగాల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -వలిగొండ

బేడ బుడగ జంగాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బేడ బుడగ జంగాల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా కళ్లెం ముత్తు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పర్వతం గిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ముగ్గు మత్స్యగిరి, ఎదురు గట్ల రాములు మోతే చిన్న జంగయ్య, కళ్లెం రాములు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాత

నవతెలంగాణ-తుర్కపల్లి

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాతపడిన సంఘటన మండలంలోని తిరుమాలపుర్లో సోమవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు చాడ మురళి రెడ్డి గేదె పశువుల కొట్టం పక్కన ఉన్న విద్యుత్ వైర్కు ప్రమాదవశాత్తు తగిలి మృతిచెందింది. సుమారు 50 వేల రూపాయల విలువ ఉంటుందని రైతు మురళి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని,ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

శ్మశాన వాటిక కాంపౌండ్ వాల్కు శంకుస్థాపన

నవతెలంగాణ- భువనగిరి

పట్టణ ప్రగతి నిధుల ద్వారా పట్టణంలోని 26 వార్డు పరిధిలోని దళిత శ్మశాన వాటిక కాంపౌండ్ పనులకు సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తీరపాక నరసింహ , కాలనీవాసులు పద్మారావు, యాదగిరి, బట్టుపల్లి రాందాస్, దండు సాయి, బట్టు సందీప్ పాల్గొన్నారు.

వెంకటేశ్వరరాజుకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్

కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా కోన్రాజు వెంకటేశ్వరరాజు రెండవసారి ఎన్నికైన సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం యాదగిరిగుట్టలో శుభాకాంక్షలు తెలియజేసి గజమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ,గుట్ట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో సత్తా చాటిన జిల్లా విద్యార్థులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

అక్షరాస్యత సాధికారిత పై రిజర్వ్ బ్యాంకు వారు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించగా జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. సిద్దిపేటకు చెందిన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమ బహుమతి పొందగా, రామన్నపేట మండలం వెల్లంకి చెందిన జిల్లా పరిషత్ పాఠశాల కు ద్వితీయ బహుమతి పొందినట్లు లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు సీనా రెడ్డి, ఎల్లంకి విద్యార్థుల 9వ తరగతికి చెందిన మాస్టర్ జ్ఞానేశ్వర్, మాస్టర్ తరుణ్ మూడవ బహుమతి కైవసం చేసుకున్నప్పుడు తెలిపారు.

కుక్క కాటుతో మహిళా మృతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



కుక్క కాటుతో మహిళా మృతి చెందిన సంఘటన పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం .. పట్టణంలోని పోచమ్మ గుడి సమీపంలో నివాసం ఉంటున్న ఎలగందుల జ్యోతి, ఎలగందుల రాజులకు ఫిబ్రవరి నెలలో మహాశివరాత్రి రోజున ఇంట్లో పెంచుకుంటున్న కుక్క కరిచింది. దీంతో భర్త రాజు ఇంజక్షన్ చేయించుకున్నప్పటికీ, భార్యజ్యోతి చేయించుకోలేదని తెలిసింది. కుక్కకు వైరస్ సోకడంతో, కుక్క సైతం చనిపోయింది. నాటి నుండి ఆరోగ్యంగానే ఉన్నట్టు కనిపించిన జ్యోతి కి రెండు రోజులుగా అనారోగ్యం బారిన పడింది. వైరస్ జ్యోతికు సైతం సోకడంతో మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

సిటిజన్ ఫీడ్ బ్యాక్లో ఎక్కువ మంది ప్రజలు పాల్గొనేలా చూడాలి

● అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 సంబంధించి సిటిజన్ ఫీడ్ బ్యాక్ కోసం ఎక్కువ మంది ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మున్సిపల్ కమిషనర్లను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టరును ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డుల సాధనకు గాను మున్సిపల్ సిబ్బంది, మెప్మా లో పనిచేస్తున్న రీసోర్స్ పర్సన్లు మహిళా సంఘాల సభ్యుల సహకారంతో సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే పనులు పూర్తి చేసుకోవాలని, పెద్ద మొక్కలు నాటాలని, రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిటీ బ్యూటిఫికేషన్ పోటీలకు గాను మంచి ఫొటోలతో డాక్యుమెంటేషన్ చేసి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లు నాగిరెడ్డి, చక్రపాణి, శ్రీకాంత్, నర్సింహ్మారెడ్డి, బాలకృష్ణ, చౌటుప్పల్ డీఈ విశ్వేశ్వర్, మెప్మా పీడీ రమేశ్ బాబు పాల్గొన్నారు.



బీఆర్ఎస్లో చేరికలు

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని జనంపల్లి, ఉత్తటూరు గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం నార్కట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్లో చేరినట్లు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనం పల్లి గ్రామ సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ దామోదర్ రెడ్డి, ఉత్త టూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు, పార్టీలో చేరిన వారు బీరం రాజు రెడ్డి, బైరు హరికృష్ణ, బీరం రాంరెడ్డి, చొప్పరి ఉపేందర్, రేమిడాల వెంకటేష్, చొప్పరి ఎల్లయ్య, బొంత రాజు, చొప్పరి బాబు, రాచమల్ల మాలింగం, వంగాల మారయ్య, ఉస్కుల నరేష్, మేడి పరశురాం, కోళ్ల లక్ష్మణ్, మేడి వెంకన్న, పొనుగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్ని కులాలకూ రూ.లక్షలోను మంజూరు చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

అర్హులైన అన్ని కులాల పేదలకు లక్ష రూపాయల లోను ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ కోరారు .సోమవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావుకి మెమోరండం అందజేశారు ఈ కార్యక్రమంలో తెడ్డు ఆంజనేయులు, పరశు రాములు, ప్రవీణ్ ,కిష్టయ్య ,రాజారెడ్డి, యాదగిరి ,పూలమ్మ ,నాగమణి ,పరశు రాములు, ఎల్లమ్మ ,బుచ్చమ్మ ,లక్ష్మి ,ఆండాలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం మూడో వార్డులో కు చెందిన కంసాని సుగుణ, బొప్పిడి యాదగిరి అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలవడంతో , ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఐలయ్య ఆధ్వర్యంలో ఆయా కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజాస్, శ్రీనివాస్, భాస్కర్, మహేష్, కృష్ణ, స్వామి, సుధాకర్, నరసింహులు, శెంకర్, చింటూ, వెంకటేష్, సాయి, చెందు, విజయ్, జాన్, భార్గవ్, శ్రవణ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎజాజ్కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నికైన ఎజాజ్ను సోమవారం పట్టణకేంద్రంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ యూత్ అధ్యక్షుడు సీస శివ, కంసని మహేష్, బరిగె శ్రీనివాస్,మొరిగాడి శివ ,మోరిగాడి వంశీ, మార్గం క్రాంతి, భానుచందర్ , సాయి, చంద్రగిరి శివ, సందీప్ , వంశీ , శరత్ పాల్గొన్నారు.

బోనాచారికి సంతాపం

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని బోనాచారి మృతి చెందడంతో గూడూరు నారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం తన బాల్యమిత్రుడు బోనాచారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కుందార కృష్ణ ఆచారి కొల్లోజు సతీష్ కుమార్, కొత్త లక్ష్మీనరసింహస్వామి, నక్కల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పెన్షనర్స్ మహా ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ - భువనగిరి

పెన్షనర్స్ జాక్ పిలుపు మేరకు ఈనెల 12న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఆల్ పెన్షనర్స్ మహాధర్నా ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కడారు రమేష్ బాబు, బొమ్మకంటి బాలరాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.అన్ని రకాల పెన్షనర్స్,రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు.

అర్హులైన జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

అర్హులందరూ ఇండ్ల స్థలాల కోసం మండల వారీగా దరఖాస్తులు చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు.

చండూర్ సీఐగా వెంకటయ్య

నవతెలంగాణ- చండూరు



చండూరు సీఐగా వెంకటయ్య పదవి బాధితులు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ అశోక్ రెడ్డి సూర్యాపేట సర్కిల్ కు వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏదైనా సమస్యలు ఉంటే ప్రజా ప్రతినిధులు కాకుండా నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. శాంతి విషయంలో రాజి పడేది లేదన్నారు. అసాంఘిక చట్ట వ్యతిరేక పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం

నవతెలంగాణ -నకిరేకల్

ప్రభుత్వ అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పోరాటాలకు శ్రీకారం చుట్టాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ నాణ్యమైన సమానమైన విద్యా అందిస్తామని చెప్పి నేడు ప్రభుత్వ విద్యా విధానాన్ని భ్రష్టు పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆ సంఘం జిల్లా కన్వీనర్ గా మహేష్,కమిటీ సభ్యులుగా అనిల్ ,తండా జస్వంత్, కూతాటి మహేష్, గద్దగూటి బాలు, భువనగిరి రాకేష్, గుడిసే మహేష్ లతో పిడిఎస్యు జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ ప్రకటించారు.ఈ సదస్సులో జిల్లా కన్వీనర్ కప్పల మహేష్ నాయకులు కట్లకుంట్ల.అనిల్, తండా జస్వంత్, కూతాటి మహేష్, గద్దగూటి బాలు, భువనగిరి రాకేష్, గుడి మహేష్ పాల్గొన్నారు.

కృష్ణవేణి విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన

నవతెలంగాణ- చిట్యాల టౌన్

ఎక్స్ ప్లోరా అనే సంస్థ నిర్వహించిన దా నాలెడ్జ్ ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో చిట్యాల పట్టణంలోని కృష్ణవేణి విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీ పరీక్షలలో పదవ తరగతి విద్యార్థిని అక్షిత, తొమ్మిదవ తరగతి విద్యార్థిని పొట్లపల్లి దీక్షిత, ఎనిమిదవ తరగతి విద్యార్థి కొత్తకొండ రోహిత్ పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. సోమవారం విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కే శ్రీధర్ ప్రిన్సిపల్ బి యాదగిరి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ -కట్టంగూర్

మండలంలోని పామనగండ్ల గ్రామ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ఆయన అభిమానులు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ దంపతులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో బండారు గణేష్ శ్రీను భాస్కర్ రెడ్డి శంకర్ రెడ్డి ఉన్నారు.

మిషన్ భగీరథ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డు శివాజీ నగర్ లో జరుగుతున్న మిషన్ భగీరథ సిసి రోడ్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. రోడ్డు మధ్యలో కట్టలా లేకుండా సమానంగా సీసీ రోడ్డు పోయాలని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మెన్ మేండే సైదులు , జిట్టా చంద్రకాంత్ ,దాసరి నరసింహ, గంటా శ్రీనివాస్ రెడ్డి , గండమల్ల శంకర్ పాల్గొన్నారు

పల్లె దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పల్లె దవాఖాన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారిడాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి అన్నారు.సోమవారం మండలపరిధిలోని తొగర్రాయి గ్రామంలో పల్లె దవఖానకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 122 పల్లె దవాఖానాల నిర్మాణానికి ఏర్పాట్లు, గ్రామాలలో పల్లె దవాఖాన వైద్యుల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.134 వైద్య పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.తమ చరవాణికే రిపోర్టులు పంపించాలన్నారు.అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు 29 సంవత్సరాల నుండి 30వ సంవత్సరంలోకి వచ్చిన ప్రతి ఒక్కరి మధుమేహ పరీక్షలు,రక్తపోటు పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల వద్ద లభించు మాత్రలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పల్లె దవాఖానా రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాపుగల్లు వైద్యాధికారి డాక్టర్ ధర్మతేజ, సూపర్వైజర్ సిద్ధమ్మ, టీఎస్ ఎంఐడీసీ అధికారులు అనిరుధ్, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, పంచాయతీ కార్యదర్శి అవినాష్, ఏడుకొండలు, నాగరాజు, యలమర్తిరాము, కలకొండ భిక్షం, అమరబోయన వీరబాబు, ఆశా కార్యకర్తలు సైదమ్మ, నాగలక్ష్మి, నాగమణి, రోశమ్మ తదితరులు పాల్గొన్నారు.





అన్ని దానాలలో అవయవదానం గొప్పది

నవతెలంగాణ-కోదాడరూరల్

అన్ని దానాల్లో కెల్లా ప్రాణదానం గొప్పదని, దానికి అవయదానం చాలా గొప్ప మార్గమని ప్రముఖ సామాజిక విశ్లేషకురాలు బంగారు నాగమణి పేర్కొన్నారు. సోమవారం వాగ్దేవి జూనియర్ కాలేజీలో అవయవదానం దాని ఆవశ్యకత గురించి జరిగిన సెమినార్ పాల్గొని మాట్లాడారు.మరణం అంచులో ఉన్న వ్యక్తిని బతికించడంలో అవయవ దానం చాలా ఉపయోగపడుతుందన్నారు.పురాతన విశ్వాసాలను విడనాడి మరణాంతరం కూడా తమ అవయవాలను దానం చేసి మరొకరికి పునర్జన్మ ఇవ్వవచ్చని ఆధునిక వైద్యరంగం పురోగతి చెంది ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మండవమధు, సిరికొండశ్రీనివాస్, తుమ్మభాస్కర్, కృష్ణమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.



క్రీడలతో స్నేహభావం, ఐక్యమత్యం పెంపొందింపు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

క్రీడలు గ్రామాలలో సమైక్యతా భావాన్ని పెంచుతాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి అన్నారు.క్రీడల ద్వారా జీవితంలో గెలవాలనే తపన, ఏదైనా సాధించగలం అనేనమ్మకం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వేమన్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీపరిధిలోని 13 వ వార్డు గాంధీనగర్‌లో జగదీషన్న కప్ (జీజేఆర్ కప్) ఆటలపోటీలను వార్డు కౌన్సిలర్ వట్టె రేణుకజానయ్య యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్‌తో పాటు మహిళలకు కుర్చీ ఆట, రింగ్‌బాల్, తాడు లాగడం ఆటలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండి చాంద్‌పాషా,13వ వార్డు అధ్యక్షులు షేక్‌రఫీ, యువనాయకులు వట్టె గణేష్ యాదవ్, ఉపాధ్యక్షులు బానోత్ జానూనాయక్, బీసీ సెల్ వార్డుఅధ్యక్షులు రాగం లింగయ్యయాదవ్,శ్రీనివాస్, వార్డు యూత్ అధ్యక్షులు బూర కిరణ్‌గౌడ్, ఏర్పుల రాజు, ఉప్పునూతల కోటేష్,బీఆర్ఎస్వీ వార్డు అధ్యక్షులు కళ్లెట్లపల్లి మహేష్ పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికచేయూత

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలకేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన పోడేటి నాగరాజు, బెల్లంకొండ కనకమ్మల కుటుంబాలకు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్ ఆర్థికచేయూతను అందించారు.ఒక్కో కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వారికి గౌడసంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గోపగాని రమేశ్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, గుణగంటి సంతోష్, అండెం మహేష్, తండు వెంకన్న, పొదిల శ్రీరాములు, గోపగానిసైదులు, పెరుమాండ్ల రమేష్, గోపగాని వెంకన్నగౌడ్, సాయికృష్ణ,లతీఫ్, బత్తులజలంధర్, పోడేటి వీరయ్య, పోడేటిసోమయ్య, పోడేటి నరేష్, పోడేటిమల్లయ్య, జక్కికాశీనాథ్, జలగం సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కుటుంబానికి చెందిన తాటిపాముల వెంకటనారాయణ భార్య తాటిపాముల జ్యోతి ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అండగా నిలిచారు.సోమవారం ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, దేవాలయ చైర్మెన్ ముత్యాలవెంకటేశ్వర్లు, ఎల్లబోయినభిక్షం, బత్తులజలంధర్, చెరుకుపరమేష్,గుణగంటి సంతోష్‌గౌడ్, మద్దెలవీరయ్య, తన్నీరు నారాయణ, అక్కెనపల్లి రాములు, చర్లపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



9 గంటలైనా పాఠశాలకు హాజరుకాని ఉపాధ్యాయులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు సంబంధించిన విద్యార్థులు ఉదయం 9 గంటలైనా పాఠశాల గేటు తీయకపోగా విద్యార్థులు గేటు బయట నిలబడి ఎదురు చూడడం జరిగింది.ఉదయం తొమ్మిది గంటల సమయం అయినప్పటికీ పాఠశాల గేటు తీయకపోవడం ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరు కాకపోవడం పట్ల గ్రామస్తులు కోపోద్రిక్తులయ్యారు.



రవీంద్రసూరికి జాతీయ పురస్కారం రావడం అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన నామాల రవీంద్రసూరి రచించిన తొలి కవితా సంపుటి అనాహత" కు ఆచార్య పద్మశ్రీ ఇనాక్ జాతీయ పురస్కారాన్ని సైమన్ ఫౌండేషన్ ప్రకటించదాన్ని సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో అభినందించారు ఈ పురస్కారం నిన్న జూలై9 సాయంత్రం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రం లో ప్రదానం చేశారు. గతం లో ఇదే పుస్తకానికి అస్తిత్వం రాష్ట్ర స్థాయి అవార్డ్ రావడం, ఇప్పుడు నేషనల్ పురస్కారం ఎంతో ఆనందంగా ఉందని రచయిత కవి,రచయిత,సినిమా దర్శకుడైన నామాల రవీంద్రసూరి అనేక సినిమాలకు సీరియల్స్ కు రచయితగా పని చేసారని పురస్కారాలు ఇంకా మరెన్నో అందుకోవాలని అన్నారు.

యుద్ధవీరుడు గోపయ్య త్యాగం చిరస్మరణీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇండియా పాకిస్తాన్ కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన లాన్సనాయక్ పి.గోపయ్య త్యాగం చిరస్మరణీయమని బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు.సోమవారం గోపయ్యచారి జయంతి సందర్భంగా పట్టణంలోని సూర్యా పేట రోడ్డులో గోపయ్య విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. గోపయ్య ఆశయాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ , రైతు సమన్వయ సంఘం జిల్లా నాయకులు నాయకుడు రాయపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్లు గుండపునేని పద్మా నాగేశ్వరరావు, పెండెంవెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు, డాక్టర్ బ్రహ్మం, మాజీ వైస్‌ఎంపీపీ ఓరుగంటిపాండు, దొంగరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



బీసీల రాజకీయ ప్లీనరీని విజయంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈనెల 15న హైదరాబాదులోని మన్సూరాబాద్ కేబీఆర్ కన్వెన్షన్‌హాల్‌లో జరిగే బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నర్సింహ కోరారు.జిల్లాకేంద్రంలోని మహాత్మాగాంధీరోడ్‌లో జ్యోతిరావుపూలే విగ్రహం దగ్గర బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్రసంపత్‌నాయుడు ఆధ్వర్యంలో కరపత్రాన్ని సోమవారం విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు,టీపీసీసీ విభాగం ఓబీసీ కోఆర్డినేటర్ బెంజారపు రమేష్‌గౌడ్, కోడి లింగయ్య, భూపతి నారాయణ, బైరు విజయకృష్ణ, రవి, పుల్లయ్య, వెంకన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లకు కనీస వేతనం అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లను రెగ్యులరైజ్ చేసి కనీసం వేతనం అమలు చేయాలని స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నార్ల పరుశరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం ఆవరణలో స్కూల్ స్వీపర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ చేపట్టి నిరాహార దీక్ష 11వ రోజుకు చేరింది.దీక్షకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ స్వీపర్ల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విలమైందని, ప్రభుత్వం స్కూల్ స్వీపర్ల కనీస వేతనం రూ.27 వేలివ్వాలని కోరారు.ఇప్పటివరకు ఉన్న పాత బకాయిలు సుమారు రెండు లక్షలా 33112 రూపాయలు వెంటనే విడుదల చేయాలని, 61 ఏండ్లు నిండిన వారికి జీఓ నెంబర్ 45 ప్రకారం రూ.15 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, నెలకు రూ.10 వేల పెన్షన్ అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నెమ్మాది నాగేశ్వరరావు, కార్యదర్శి రసూల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.జానకి, కార్యవర్గ సభ్యులు పి.రమేష్, ఎస్కే.జాని, మదార్, వెంకటేశ్వర్లు, మరియమ్మ, కోటమ్మ, లింగమ్మలచ్చీరాంనాయక్,తావూరియా పాల్గొన్నారు.



అర్హులకు డబుల్‌బెడ్రూం ఇండ్లు కేటాయించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.స్థానిక ధర్మభిక్షంభవన్‌లో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, యువజన సమైక్య నాయకులు ఐతగాని కామేష్,పున్నయ్య ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాలు ఇప్పించాలని ధర్నా

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఇండ్లపట్టాలు ఇప్పించాలని కోరుతూ నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనెంబర్ 710, 717, 718 లో ఉన్న 16 ఎకరాల భూమి నీ 2003లో కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. అందులో 425 ఇండ్ల ప్లాట్లుగా చేయడం జరిగిందని అందులో 12 మందికి పట్టాలు ఇచ్చారని మిగతా వారికి కూడా



ఇండ్ల పట్టాలని వెంటనే అందజేయాలని కోరారు.

ఇప్పటికే భూమి ఆక్రమణకు గురైందని, ఏడి తో భూమి సర్వే చేయించాలని కలెక్టర్ ను కోరారు. ఈ మధ్యకాలంలో సర్పంచ్ మూడు లిస్టులను తయారు చేశారని, అందులో అవకతవకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. లిస్టులను నిలుపుదల చేసి అర్హులైన వారికి ఇండ్లపట్టాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో గ్రామస్తులు జి. భాస్కర్ గౌడ్, ఆర్. శ్రీను, నగేష్ గౌడ్, లింగస్వామి, బి. రవీందర్, ఇందిరమ్మ, పెంటయ్య, బిక్షం, కవిత, నరసింహ, నాగ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీలో జాబ్ డ్రైవ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ కెమికల్ ల్యాబ్ సహకారంతో సోమవారం ఎన్జీ కళాశాలలో జాబ్ డ్రైవ్ నిర్వహించామని ప్రిన్సిపల్ శ్యామ్ తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అంతటి శ్రీనివాసులు మాట్లాడుతూ జాబ్ డ్రైవ్ ద్వారా పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ అవకాశం ఇచ్చామని, ఇంటర్వ్యూకి 136 మంది హాజరై, అందులో 77 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్థులకు ఉచిత భోజన, వసతి, ఉన్నత విద్యలో కూడా అవకాశం ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ వెంపటి శ్రీనివాసులు, నాగిరెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, యాదగిరి, దుర్గాప్రసాద్ తదితరులు అధ్యాపకులు, ఎమ్ ఎస్ ఎన్ ల్యాబ్ మేనేజర్ బ్రహ్మానంద రెడ్డి, మోహన్ , ప్రశాంత్ పాల్గొన్నారు.

తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -చిట్యాల టౌన్

పట్టణంలోని పీఆర్టీయూ భవనం లో ఆదివారం తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు గా స్వరూప రాణి,ప్రధాన కార్యదర్శి దుండిగల్ యాదగిరి,వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయ చారి,ఉప అధ్యక్షులు కృష్ణ రెడ్డి,మహిళ అధ్యక్షులు జి.సునీత,జాయింట్ సెక్రటరీ క్రాంతి కుమార్, దుర్గం శ్రీనివాస్,కోశాధికారి రాజ్యలక్ష్మి, గౌరవ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,చీఫ్ అడ్వైజర్ టీ. ప్రవీణ్ కుమార్, అధికార ప్రతినిధి పడాల రవి మాధవ్, అడ్వైసర్ గా సురేందర్, సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ -నిడమనూరు

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు పుల్లయ్య డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు డప్పు చప్పుళ్లతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి ఊర విజయ్, కృష్ణ, శ్రీను, నర్సింహా, రామలింగయ్య, లింగయ్య, శివ, అశోక్, శేఖర్, లక్ష్మయ్య సైదమ్మ, వెంకటమ్మ, భాగ్యమ్మ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ -నిడమనూరు

ఇటీవల మండల పరిధిలోని శాఖాపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండలనాయకులు బొర్ర మోష మృతి చెందడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ సోమవారం కుటుంబసభ్యులను పరామర్శించారు.రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.మోష మృతి తీరని లోటని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు.రాబోయే రోజుల్లో సాయం అందించేందుకైనా తాను ముందు ఉంటానని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు.అయన వెంట బొజ్జలాజర్,కేశబోయిన జానయ్యగౌడ్, చారి,బొజ్జచిన్నా, బొజ్జరవి, తదితులున్నారు.



సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ -మర్రిగూడ

మర్రిగూడ మండలం సరంపేట గ్రామానికి చెందిన చిర్రపు శ్రీకాంత్ రెడ్డి గతంలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది.మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అంద చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం సోమవారం హైదరాబాదులో 1,40,000 రూపాయల చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగేపు గిరి నేత, వెనమల్ల నరసింహ ద్వారా శ్రీకాంత్ రెడ్డి కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చిర్రపు శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ

నవతెలంగాణ -మిర్యాలగూడరూరల్

మండలంలోని యాదగిరిపల్లి గ్రామానికి చెందిన గువ్వల లక్ష్మమ్మ సోమవారం గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.సమస్యల పోరాటాలపై సిపిఐ పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో లక్ష్మమ్మ చురుకుగా పాల్గొనేదని, లక్ష్మమ్మ మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి.సయ్యద్, నాయకులు గువ్వల అంజయ్య, చంద్రమౌళి, గోగుల యాదగిరి, గువ్వల వెంకటయ్య, వల్లపట్ల వెంకన్న, గువ్వల మట్టయ్య, గువ్వల శేఖర్, బంటు సతీష్, దుర్గమ్మ, అంజన్న వెంకన్న, వెంకటేశ్వర్లు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కృషి,పట్టుదల ఉంటే విజయం మన సొంతం

నవతెలంగాణ -పెద్దవూర



కృషి,పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైతే విజయం మనసొంతమవుతుందనడంలో సందేహం లేదు.సాధారణ కుటుంబంలో జన్మించినా, చిన్నతనం నుండే ఉన్నతభావాలతో లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో అత్యంత గౌరవప్రదమైన స్థానాన్ని దక్కించుకున్నారు దుర్గాప్రసాద్. పేద, మధ్య తరగతి కుటుంబం కావడంతో తల్లీ దండ్రులు కృషితో తన జన్మను సార్థకం చేసుకున్నారు.కుటుంబ నేపథ్యమే అతన్ని ఐటీ వైపు నడిపించింది.మార్గ నిర్దేశం చేసుకునేలా చేసింది.100 శాతం స్కాలర్‌షిప్‌తో ఎంసెట్ సీటును సొంతం చేసుకున్నారు.పెద్దవూర మండలం కుంకుడు చెట్టుతండకు చెందిన ఎంపీటీసీ రమావత్ పీక్లా నాయక్ కుమారుడు దుర్గాప్రసాద్, సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌అయ్యారు.అందరం గర్వ పడేలా మణిపూర్‌లో 2020లో బీటెక్ చేసి, ఉద్యోగం సంపాదించి ఇపుడు దేశంలోనే సెంట్రల్ గవర్నమెంట్ నెంబర్‌వన్ ఇన్‌స్టిట్యూట్ మద్రాస్‌లో ఐటి ఎంటెక్ సీటు సొంతం చేసుకున్నారు.తానా ఆఫీస్ వీర్పుసా ద్వారా రాసిన ఆలిండియా ఎంట్రన్స్ ఐటీ పరీక్షలో 100 శాతం స్కాలర్‌షిప్‌తో తన సొంతం చేసుకుని తల్లిదండ్రులకు, సమాజానికి యువతకు మార్గదర్శిగా నిలిచారు.కృషికి తగిన ఫలితం రావడం తో తల్లిదండ్రులు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

భూములు లాక్కోవాలనుకోవడం తగదు

నవతెలంగాణ -మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం జంకుతండలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం పేరుతో భూములను లాక్కోవాలనుకోవడం తగదని జంకుతండావాసులు పేర్కొన్నారు.సోమవారం భూముల కొలతల పేరుతో పేద ప్రజల భూములపై వచ్చిన తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్, పోలీసులు, గ్రామ కార్యదర్శి, ,సర్పంచులను స్థల యజమానులు అడ్డుకున్నారు.40 ఏండ్ల నుండి తాము భూమిపై వున్నామని, రాజకీయ ఒత్తిళ్లతో బలవంతంగా లాక్కోవాలనుకోవడం తగదన్నారు. అధికార పార్టీ వారు భూముల స్వాహా కోసం కుట్ర పన్నుతున్నరని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ప్రభుత్వం జీఓ. 59,59 తో ప్రభుత్వ భూములు పట్టాచేసేందుకు ప్రయత్నిస్తుంటే కొందరు అధికారులు అధికార పార్టీ వారికి వత్తాసు పలుకుతున్నారని వాపోయారు.అడ్డుకున్న వారిలో గ్రామ ప్రజలు మాలోత్ సరోజ, మాలోత్ హీరా, రజిని, శారద, రామి, సీతలి, పద్మ, బాలోజి, బాల, రమేష్, లింగా, తదితరులు వున్నారు.



డీసీఎం డ్రైవర్ల మిర్యాలగూడ సంఘం అధ్యక్షుడిగా జోసెఫ్

నవతెలంగాణ -మిర్యాలగూడరూరల్

డీసీఎం డ్రైవర్ల మిర్యాలగూడ సంఘం అధ్యక్ష ఎన్నికలు పట్టణంలో సోమవారం జరిగాయి.అధ్యక్షుడిగా నాగటి జోసెఫ్, ఉపాధ్యక్షుడిగా గండమల్ల సహదేవ్, ప్రధాన కార్యదర్శిగా జాల మారయ్యలతో పాటు సభ్యులుగా షేక్‌వహీద్, జూకటిశివ, కొరటికల్ రవి, అనంతల రాజేష్ తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎం డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ -పెద్దవూర

మండలంలోని చలకుర్తి ప్రాథమికపాఠశాలలో అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు అప్పన్న కుమారుడు హర్షవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, ఇతర సామాగ్రిఅందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జార్జి, హెచ్ఎం లక్ష్మీప్రభ, నజీర్, సునీత పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ -మర్రిగూడ

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోకుల రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రంగారెడ్డికి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొలుగూరి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అబ్బాస్, పాండు, కార్యవర్గ సభ్యులు శంకర్, శ్రీరామ్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

నవతెలంగాణ -చింతపల్లి

యువత స్వశక్తితో ఎదిగినప్పుడే నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపవచ్చని మైనార్టీ సెల్ నాయకులు జహంగీర్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ ఎక్స్‌రోడ్‌లో సోహెల్ మొబైల్ షాపును ప్రారంభించారు.చదువుకున్న యువకులు ఉపాధిపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు భారం కాకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువుకున్న చదువు ఒక గుర్తింపు ఉండాలంటే తనకు నచ్చిన పని చేయడంలో తృప్తి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్ ప్రొప్రైటర్ ఎండి సోయల్, మహమ్మద్ జహంగీర్, హమీద్, షరీఫ్, ఇర్ఫాన్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ- దేవరకొండ

ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తుండడాన్ని నిరసిస్తూ సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఎంఈఓ మాత్యనాయక్ వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాలు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్యబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘ నాయకులు చెల్లేటి భాస్కరాచారి, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోయిన చంద్రమౌళి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, సైదులు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాసాన్ని ఆమోదించాలని ఆర్డీవోకు నోటీసులు

నవతెలంగాణ -మర్రిగూడ

మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతూ సోమవారం దేవరకొండ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీరాములుకు 8 మంది మెజార్టీ ఎంపీటీసీలు సంతకాలు చేసి నోటీసులు అందజేశారు.నోటీసులు అందజేసిన వారిలో తిరుగండ్లపల్లి ఎంపీటీసీ గండికోట రాజమణి, మర్రిగూడ ఎంపీటీసీ కట్కూరి వెంకటేశంగౌడ్, భీమనపల్లి ఎంపీటీసీ సిలువేరు విష్ణు, శివన్నగూడ ఎంపీటీసీ దాసరి మమత గోపాల్,అంతంపేట ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్, లెంకలపల్లి ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, కుదబక్షపల్లి ఎంపీటీసీ తుమ్మల వరప్రసాద్, రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ వేన్నమనేని శోభ రవీందర్ రావు ఉన్నారు.